RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY | తెలుగు దినపత్రిక

మల్కాజ్‌గిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 96 ISSUE NO : 96 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | శనివారం, అక్టోబర్, 4, 2025 Saturday, October,4, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-

## నలుగురిని బలి తీసుకున్న

# వందే భారత్!



బీహార్‌లో విషాదకర ఘటన చోటు చేసుకుంది. వందే భారత్ రైలు ఢీకొని నలుగురు దుర్మరణం పాలయ్యారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తోన్నారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. గాయపడ్డ వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ తెల్లవారు జామున 4:30 గంటల సమయంలో పూర్ణియా జిల్లా ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. జిల్లాలోని కస్బా జబాన్ పూర్ వద్ద వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని నలుగురు యువకులు మృతి చెందారు. కటిహార్-జోగ్బని రైల్వే ట్రాక్‌పై ఈ ప్రమాదం జరిగింది. రైలు వేగం చాలా ఎక్కువగా ఉండడంతో మృతదేహాలు ఛిద్రమయ్యాయి. గుర్తు పట్టడానికి వీల్లేకుండా మారాయి. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

దసరా ఉత్సవాలు చూసి తిరిగి వస్తున్న అయిదుమంది యువకులు ఈ తెల్లవారు జామున 4:30 గంటల ప్రాంతంలో కస్బా జబన్‌పూర్ వద్ద రైల్వే ట్రాక్ దాటుతుండగా అతి వేగంగా వచ్చిన వందే భారత్ రైలు ఢీకొట్టింది. ఈ ఘటనలో నలుగురు యువకులు కూడా అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. రైలు వేగంగా రావడంతో కనీసం తప్పించుకునే అవకాశం లేకుండా పోయింది వారికి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. పోస్ట్‌మార్టం నిమిత్తం పూర్ణియాలోని జీఎంసీహెచ్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ దుర్ఘటనపై స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తోన్నారు.

## అలయ్ బలయ్ సంప్రదాయం కాదు..

# తెలంగాణ ఆత్మ...

## - బండారు దత్తాత్రేయ



**హైదరాబాద్,అక్టోబర్,03,తెలంగాణ దిశ:** మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, కిషన్ రెడ్డి, అర్జున్ రామ్ మేఘ్వాల్, జయంతి చౌదరి, బండి సంజయ్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి.రమణ, బీజేపీ ఎంపీ లక్ష్మణ్, బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, సీపీఐ నేత నారాయణ, ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ ఎంపీ వి.హనుమంతావు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, టాలీవుడు ప్రముఖ నటులు నాగార్జున, బ్రహ్మానందం తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయ నాయకుల మధ్య ఐక్యత కోసం బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రతిఏటా దసరా మరునాడు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. తెలంగాణ సంస్కృతి, ఆహారపు అలవాట్లను చాటిచెప్పేలా అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. అయితే ఈసారి మాత్రం ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో ఈ కార్యక్రమం జరుగుతోంది. అలయ్ బలయ్ ఒక సంప్రదాయం మాత్రమే కాదని.. తెలంగాణ ఆత్మని ఈ కార్యక్రమం నిర్వాహకులు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అభివర్ణించారు. స్వదేశీ భావనతో ముందుకు వెళ్లాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలంటూ రైతులకు ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ చరిత్రలో ప్రతీ మార్పులో యువత కీలకపాత్ర పోషించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు బండారు దత్తాత్రేయ సూచించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. పరిపాలన సౌలభ్యం కోసమే రాష్ట్రాల విభజన జరిగినట్లు పేర్కొన్నారు. ప్రాంతాలకు అతీతంగా కలిసికట్టుగా ఉండాలంటూ తెలుగు రాష్ట్రాల ప్రజలకు పిలుపునిచ్చారు. యువత సనాతన ధర్మం వైపు చూస్తుందన్నారు. మనకు దసరాతోపాటు జీఎస్టీ పండగ వచ్చిందని తెలిపారు. పెరిగిన ధరలు తగ్గించి ప్రధాని మోదీ రికార్డు సృష్టించారని చెప్పారు. దసరా రోజు అందరి నుంచి ఆశీర్వాదం తీసుకోవడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. అయితే బయట రాజకీయ నేతలు చాలెంజ్‌లు విసురుకుంటారు.. కానీ పండగ పూట ఒకే వేదికపైకి తీసుకు వచ్చి కలుసుకునే విధంగా ఏర్పాటు చేసిన కార్యక్రమమే అలయ్ బలయ్ అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు.

# కేంద్ర ప్రభుత్వానికి వచ్చే మూడేళ్లు కీలకం: కిషన్‌రెడ్డి

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** కేంద్ర ప్రభుత్వానికి వచ్చే మూడేళ్లు చాలా కీలకమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతి శాఖ అనేక రిఫార్మ్స్ తీసుకు వస్తోందని చెప్పుకొచ్చారు. కొత్త సమస్యలు వచ్చే అవకాశం ఉందని... వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. బ్రిటిష్ చట్టాలు ఇప్పటికీ అమలు అవుతున్నాయని తెలిపారు. వర్తమాన ప్రజల ఆలోచనలకు అనుగుణంగా చట్టాలు తేవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆలోచిస్తున్నారని చెప్పుకొచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో ఆ పార్టీ స్టేట్ లీగల్ సెల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు, ఎంపీలు కే.లక్ష్మణ్, రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. అర్జున్ రామ్ మేఘవాల్ ఐఏఎస్‌గా ఉన్నప్పటికీ రాజీనామా చేసి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగారని ప్రశంసించారు. బీజేపీ శ్రేణులు కేంద్ర ప్రభుత్వ ఇమేజ్ పెంచే ప్రయత్నం చేయాలని దిశానిర్దేశం చేశారు. కేంద్రంపాలసీలకు అనుగుణంగా కోర్టుల్లో మనం వాదిస్తామనేది చాలా కీలకమని తెలిపారు. రానున్న మూడేళ్లు మోదీ ప్రభుత్వానికి చాలా కీలకమని ఉద్ఘాటించారు. అందుకు ప్రత్యేకమైన శిక్షణ తరగతులు నిర్వహించాలని మార్గనిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వ స్టాండ్ బలంగా వినిపించేందుకు ఎఫర్ట్ పెట్టాలని సూచించారు. తెలంగాణలో అధికారంలోకి బీజేపీ రావాలి అంటే అందరం కలసి కట్టుగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు కిషన్‌రెడ్డి. కాలం చెల్లిన చట్టాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రద్దు చేశారని బీజేపీ ఎంపీ కే.లక్ష్మణ్ తెలిపారు. దేశాన్ని ఆర్థికంగా విచ్చిన్నం చేసేందుకు ఇతర దేశాలు కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు. ప్రధాని మోదీ విజనరీ లీడర్‌కాబట్టి వేగంగా స్పందిస్తున్నారని చెప్పుకొచ్చారు. జీఎస్టీ తగ్గింపుతో మోదీ దీపావళి వెలుగులను పేదల ఇళ్లల్లో నిప్పుతున్నారని వివరించారు. అగ్రదేశాలు అడ్డగోలు టారిఫ్‌లతో భారతదేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేయాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు. ఇండియా ఎదుగుదలను చాలా దేశాలు జీర్ణించుకోలేక పోతున్నాయని ఫైర్ అయ్యారు.



# కరూర్ తొక్కిసలాట ఘటన..

## సిట్ విచారణకు ఆదేశించిన మద్రాసు హైకోర్టు



**చెన్నై,అక్టోబర్,03:** కరూర్‌లో టీవీకే పార్టీ చీఫ్, ప్రముఖ నటుడు విజయ్ నిర్వహించిన ర్యాలీలో తొక్కిసలాట ఘటన పెను విషాదాన్ని మిగిల్చిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోగా.. అనేక మంది గాయపడ్డారు. ఈ ఘటనపై మద్రాసు హైకోర్టు తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. సిట్ విచారణకు ఆదేశించింది. ఐపీఎస్ అధికారి అస్రాగార్గ్ నేతృత్వంలో సిట్ దర్యాప్తునకు ఆదేశాలు ఇచ్చింది. తొక్కిసలాట ఘటనకు సంబంధించిన కేసులో టీవీకే పార్టీ నేతకు బెయిల్ ఇచ్చేందుకు మద్రాస్ హైకోర్టు నిరాకరించింది. ముందస్తు బెయిల్ కోరుతూ టీవీకే నామక్కల్ జిల్లా కార్యదర్శి సతీష్‌కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ర్యాలీ సమయంలో జన సమూహాన్ని నియంత్రించడంలో పార్టీ ఎందుకు విఫలమైందని కోర్టు ప్రశ్నించింది. ఘటన తర్వాత టీవీకే నేతలు ఎక్కడికి వెళ్లారని, బాధితులను ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించింది. అంతేకాదు టీవీకే చీఫ్ వాహనాన్ని ఎందుకు సీజ్ చేయలదేని కూడా ప్రశ్నించింది. ఈ మేరకు ఘటనపై సిట్ విచారణకు ఆదేశించింది. ఇదిలావుంటే తొక్కిసలాట బాధితులకు అదనపు పరిహారం కోరుతూ దాఖలైన మరో పిటిషన్‌పైకూడా హైకోర్టు విచారణ జరిపింది. పరిహారం కోరుతూ దాఖలైన పిటిషన్‌పై మీ స్పందన తెలియజేయాలని ఆదేశిస్తూ కోర్టు.. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఇటీవల విజయ్ ప్రచార ర్యాలీ సందర్భంగా కరూర్‌లో తొక్కిసలాట జరిగింది. ఆ ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 50 మందికిపైగా గాయపడ్డారు.

## కంటోన్మెంట్‌కు రావాల్సిన వెయ్యికోట్ల

# బకాయిలను విడుదల చేయండి



## కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు మంత్రి పొన్నం లేఖ!

**హైదరాబాద్,అక్టోబర్,03,తెలంగాణ దిశ:** కంటోన్మెంట్ నుంచి తెలంగాణ ప్రభుత్వానికి యూజర్ చార్జీల భాగం కింద దాదాపు రూ. 1,000 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని కేంద్ర మంత్రికి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు ఆయన రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్‌కు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేశ్ సంతకాలతో కూడిన లేఖను హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ రాశారు. కంటోన్మెంట్ బకాయిలను సకాలంలో క్లియరెన్స్ చేయడం వలన రక్షణ శాఖ పరిధిలో అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో ప్రజా మౌలిక సదుపాయాలు కల్పించడం వారికి అవసరమైన పౌర సేవలు కొనసాగించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు లభిస్తుందని తెలిపారు. హైదరాబాద్‌లోని కొన్ని రక్షణ భూములను కీలకమైన ప్రజా ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి విడిచిపెట్టడానికి సానుకూలంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని రక్షణ మంత్రిత్వ శాఖకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్, సికింద్రాబాద్ లో నివసిస్తున్న ప్రజలకు కీలకమైన మౌలిక సదుపాయాల అవసరాలను తీర్చడంలో, పౌర సౌకర్యాలను మెరుగుపరచడంలో రక్షణ శాఖ భూములు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజా వినియోగం కోసం కొన్ని రక్షణ భూములను ఇవ్వడానికి అంగీకరించినందుకు భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఈ భూములను అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయాలని అభ్యర్థించారు. నగర అభివృద్ధికి, ప్రజా సౌకర్యానికి అధిక ప్రాముఖ్యత కలిగిన కొనసాగుతున్న మౌలిక సదుపాయాలు, మొబిలిటీ ప్రాజెక్టులను అమలు చేయడానికి ఈ భూమార్పిడి కీలకంగా ఉందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు జరగడం లేదని మీ దృష్టికి తీసుకువచ్చినట్లు గుర్తుకు చేశారు.



# మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి నివాళులు అర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్,03,తెలంగాణ దిశ:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, సూర్యాపేట మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఈ నెల 1న రాత్రి అనారోగ్యంతో కన్నుమూసిన విషయం తెలిసిందే. అయితే ఈ రోజు ప్రజల సందర్శనార్థం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో పార్థీవ దేహాన్ని ఉంచారు. దీంతో ఈ రోజు ఉదయం నుంచి కాంగ్రెస్ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యే అక్కడకు చేరుకుని మాజీ మంత్రి దామోదర్ రెడ్డి కి నివాళులు అర్పిస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అక్కడకు చేసుకొని రాంరెడ్డి దామోదర్ రెడ్డి పార్థివదేహానికి పూలమాల వేసి.. నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.

రాంరెడ్డి దామోదర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీతో పాటు నల్గొండ జిల్లా ప్రజలకు తీరని లోటని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అంతకు ముందు మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి నివాళులు అర్పించారు. అలాగే రాంరెడ్డి దామోదర్ రెడ్డి భౌతికకాయానికి నివాళులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అర్పించించారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని.. ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీని వీడలేదని గుర్తు చేసుకున్నారు.





విజయదశమి(దసరా పండుగ) సందర్భంగా శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనృసింహ స్వామి దేవాలయంలో జమ్మి చెట్టు పూజ( శమీ పూజ) ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త శ్రీహరి, భారీ ఎత్తున భక్తులు, గ్రామ ప్రజలు ఈ జమ్మి చెట్టు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజల అనంతరం పరస్పరం జమ్మి ఆకు ఇచ్చుకుని దసరా శుభాకాంక్షలు చెప్పుకున్నారు. స్వామి వారిని దర్శించుకుని దసరా పండుగ నిర్వహించుకున్నారు. - (కీసర, తెలంగాణ దిశ)





## ఉప్పల్ లో ఘనంగా దసరా సంబరాలు

ఉప్పల్ లో దసరా సంబరాలను ఘనంగా నిర్వహించారు. దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాలకు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రావణ దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయంగా విజయదశమిని జరుపుకుంటామని, ఈ విజయదశమి నుంచి అందరికీ విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

- (మల్లాపూర్, తెలంగాణ దిశ)

## ఘనంగా జై దుర్గా భవానీ యూత్ అసోసియేషన్ దేవి నవరాత్రి ఉత్సవాలు





**చర్లపల్లి,అక్టోబర్ 03, (తెలంగాణ దిశ):** చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ పరిధిలోని ఎంఆర్ఆర్ కాలనీలో జై దుర్గా భవానీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండవగా నిర్వహించారు. దసరా పండుగ రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవి రూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు. జై దుర్గా భవానీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిషి చేతుల మీదుగా లక్కీ డ్రా తీసారు. లక్కీ డ్రాలో మొదట విజేతగా క్యాసని లతా మాధురి ఎలక్ట్రానిక్ స్కూటర్ ను దక్కించుకున్నారు. రెండవ విజేతగా మనీష్ మొబైల్ ఫోన్ గెలుపొందారు. యూత్ ఆర్గనైజర్ శకత్ విజయ్ కుమార్ చేతుల మీదగా విజేతలకు బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా శకత్ విజయ్ కుమార్, మాట్లాడుతూ అమ్మవారు అందరికీ సుఖ సంతోషాలతో ఆశీర్వాదం ఇవ్వాలని శ్రీ రాజరాజేశ్వరి దేవిని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోయూత్ కమిటీ సభ్యులు రాజశేఖర్ రెడ్డి, ఎస్. రాహుల్, యశ్వంత్, నాగేందర్, ఎస్. అరుణ్, కిషోర్, బాల, కె. ప్రసాద్, లింగం నాయక్, సంజయ్, దినేష్. భవాని దీక్ష మాల దారులు తదితరులు పాల్గొన్నారు.



టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని టీపీసీసీ మైనార్టీ విభాగం రాష్ట్ర జాయింట్ కన్వీనర్ సమీర్ ఖాన్, కుత్బుల్లాపూర్ మైనార్టీ చైర్మన్ జలీల్ ఖాన్, 131 డివిజన్ కాంగ్రెస్ నాయకులు రాధాకృష్ణలు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. - (కుత్బుల్లాపూర్, తెలంగాణ దిశ)



ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ప్రమోద్ తండ్రి రమేశ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, షేర్ మణెమ్మ, షేక్ అబ్దుల్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

- (ఏఎస్ రావునగర్, తెలంగాణ దిశ)

## కాన్ క్లేవ్ పేరుతో వైట్ కాలర్ దోపిడీ!

**హైదరాబాద్, (తెలంగాణ దిశ):** రాజకీయ నాయకులు ప్రచారాన్ని కోరుకుంటారు. నిత్యం వార్తల్లో ఉండాలని అనుకుంటారు. తమ గురించి మాత్రమే మీడియా గొప్పగా చెప్పాలని.. తమకు నచ్చని వారిపై నిత్యం రా ళ్లు వేస్తూ ఉండాలని.. బురద కుమ్మరిస్తూ ఉండాలని అనుకుంటారు. సహజంగా రాజకీయ నాయకులు కూడా మనుషులే కాబట్టి.. వారికి కూడా ఆశలు ఉంటాయి కాబట్టి తప్పులేదు. కానీ వారి మాదిరిగానే ప్రత్యర్థి నాయకులు కూడా అలానే ఆలోచిస్తారు కాబట్టి.. మీడియాకు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడుతుంది. ఒకరి గురించి చెప్తే మరొకరు బాధపడతారని నిశ్శబ్దంగా ఉంటుంది. అయితే నేటి కాలంలో రాజకీయ నాయకులు ఆరి తేరి పోయారు కాబట్టి సొంతంగా మీడియా వ్యవస్థలను ఏర్పాటు చేసుకున్నారు. మరికొందరైతే పరోక్షంగా మీడియా వ్యవస్థలను నడిపిస్తున్నారు.గతంలో పత్రికలను మాత్రమే నాయకులు మేనేజ్ చేసేవారు. కొంతకాలానికి న్యూస్ చానల్స్ వచ్చాయి. ఇప్పుడు సోషల్ మీడియా గ్రూపులు అదనంగా జత కూడిపోయాయి. ఆయనప్పటికీ రాజకీయ నాయకులకు ప్రచార యావ తగ్గడం లేదు. పైగా తమ మాటలను మాత్రమే ప్రజలు వినాలి అని కోరిక వారిలో అంతకంతకు పెరిగిపోతోంది. రాజకీయ నాయకుల ప్రచార పిచ్చిని కొన్ని మీడియా సంస్థలు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నాయి. అయితే చేసేది ఎలాగూ వైట్ కాలర్ దోపిడీ కాబట్టి మీడియా అధినేతలు దానికి సరికొత్త పేరు పెడుతున్నారు.విదేశాలలో ఎన్నికలు జరిగినప్పుడు పోటీలో ఉండే ఇద్దరు నాయకులను ఒకే వేదిక మీద తీసుకొస్తారు. అక్కడ ఉన్న పాత్రికేయులు రకరకాల ప్రశ్నలు అడుగుతారు. దానికి ఆ ఇద్దరు నాయకులు సమాధానాలు చెప్తారు. ఇందులో ఎటువంటి మీడియా స్వార్థం ఉండదు. పెయిడ్ భజన అంతకంటే ఉండదు.

## బరితెగిస్తున్న లీడర్లు..!?

**నల్గొండ, తెలంగాణ దిశ :** సడుకుంటేనే పని జరుగుతుంది.. వారానికి రెండుసార్లు వస్తే చాలుశీర్షిక చదివి మమ్మల్ని తిట్టుకుంటున్నారు కదూ. మీ స్థానంలో మేము ఉంటే అలాగే తిట్టుకునే వాళ్ళం. కనబడితే రెండు చెంపలు వాయించే వాళ్ళం కూడా. ఎందుకంటే ఆ శీర్షిక అలా ఉంది కాబట్టి. వాస్తవానికి ఈ తరహా భాషను ప్రయోగించాలంటే మాకు కూడా చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఎందుకంటే మా న్యూస్ వెబ్సైట్ ను అందరూ చూడాలనేదే తాపత్రయం. అంటే తప్ప ఒక సెక్షన్ రీడర్స్ చదవాలనేది కాదు. కాకపోతే జరిగిన దారుణం అటువంటిది. ఇటువంటి దారుణాన్ని వెలుగులోకి తీసుకొచ్చే క్రమంలో ఆ తరహా భాష వాడక తప్పడం లేదు. పెద్ద మనసుతో క్షమిస్తారని కోరుకుంటున్నాం. ప్రభుత్వ పథకాలు పేదలకు అందాలని ఏలుతున్న నాయకులు చెబుతుంటారు. పెద్దపెద్ద సమావేశాలు పెట్టు మరి గొప్పగా వ్యాఖ్యానిస్తూ ఉంటారు. వాస్తవానికి ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం పేదవాడికి చేరితే అంతకుమించిన ఆనందం ఇంకొకటి ఉండదు. ఎందుకంటే పథకం అనేది పేదవాళ్లకు చేరినప్పుడు క్రమక్రమంగా పేదరికం తగ్గిపోతుంది. తద్వారా జీవించే హక్కు.. అందరికీ సమానంగా ఉంటుంది. ఒకరి మీద ఆధారపడ కుండా స్వశక్తితో బతికే వారి సంఖ్య పెరుగుతుంది. అంతకు మించిన ఆనందం ఇంకెక్కడ ఉంటుంది. పైగా పథకాలను పకడ్బందీగా ప్రభుత్వాలు అమలు చేస్తే.. వాళ్ల అధికారానికి ఇబ్బంది ఉండదు. కానీ మన ప్రభుత్వాలు అలా చేయవు కదా. పథకాల విషయంలో అధికార పార్టీ నేతల నొక్కుడు ఎక్కువగా ఉంటుంది కదా. పైగా అధికార పార్టీ నేతలకు పేటెంట్ రైట్ మాదిరిగా ప్రభుత్వ పథకాలు ఉంటాయికదా.. పైగా ఇలాంటి వ్యవహారాలలో ఏ వ్యవస్థలు జోక్యం చేసుకోలేవు. జస్ట్ చూస్తూ ఉంటాయి.పేదలకు పథకాలు కావాలి కాబట్టి నేతల చుట్టూ తిరుగుతూ ఉంటారు. ఆ అధికార పార్టీలో ఉన్న నాయకులు పేదల అవకాశాన్ని ఆసరాగా చేసుకొని రకరకాల వ్యవహారాలకు పాల్పడుతుంటారు. అయితే తెలంగాణలోని ఓ ప్రాంతంలో ఓ ప్రభుత్వ పథకానికి సంబంధించి ఓ మహిళ అధికార పార్టీ నాయకుడిని కలిసింది.



టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డికి పలువురు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు సదానందం, కుత్బుల్లాపూర్ ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్, భౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాది రెడ్డి, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, జక్కుల మల్లేష్, ఎ. విజయ్ గౌడ్ గారు, వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు. - (కుత్బుల్లాపూర్, తెలంగాణ దిశ)



## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

మహాత్మా గాంధీ 156వ జయంతి వేడుకలు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలుబసీలలో నిర్వహించారు. నిజాంపేట్ హనుమాన్ టెంపుల్ వద్ద జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి సిపిఐ మండల కార్యదర్శి పాల బిందెల శ్రీనివాస్, కాశీ యాదయ్య, పలువురు స్థానికులు పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి అర్పించారు.

- (కుత్బుల్లాపూర్, తెలంగాణ దిశ)

## కదులుతున్నరైలు ఎక్క బోయి ప్రమాదానికి గురైన మహిళను కాపాడిన కానిస్టేబుల్ విజయ



**చర్లపల్లి, అక్టోబర్ 03, (తెలంగాణ దిశ) :** కదులుతున్న రైలు ఎక్క బోయి ప్రమాదానికి గురైన మహిళను కాపాడిన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్ పి. విజయను పలువురు అభినందించారు. శుక్రవారం చర్లపల్లి రైల్వే స్టేషన్ నాలుగవ నెంబర్ ప్లాట్ ఫారం మీద రైలు నంబర్ 18519 లోక్ మాన్య తిలక్ రైలులో జేబా అమీరుల్ దఫాదర్ (26) ప్రయాణికురాలు తినుబండారుల కోసం చర్లపల్లి రైల్వే స్టేషన్ లో దిగారు. తినుబండారని తీసుకొని రైలు క్రమంలో అప్పటికే బయలుదేరిన రైలును ఎక్కేందుకు ప్రయత్నించింది దీంతో జారీ కిందపడిపోయిన దఫదర్ ను సమీపంలో ఉన్న విజయ పైకి లాగి తీవ్ర గాయాలు కాకుండా కాపాడింది. తర్వాత క్షేమంగా రైల్వే ఎక్కించారు.

## తెలంగాణ జాగృతి మహిళా విభాగం మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలిగా సంధ్యరెడ్డి

తెలంగాణ జాగృతి మహిళా విభాగం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలిగా టి. సంధ్యరెడ్డిని నియమిస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సంధ్యరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలు నియమించిన కవితకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో మహిళా సమస్యల పరిష్కారంతో పాటు తెలంగాణ జాగృతి మహిళా విభాగాన్ని మరింత పటిష్టం చేస్తానని అన్నారు.

- (కుత్బుల్లాపూర్, తెలంగాణ దిశ)



# సంపాదకీయం

## రొమాన్స్ కల్చర్...!

ప్రేమ ఎప్పుడు, ఎక్కడ మొదలవుతుందో ఎవరు చెప్పలేరు కరెక్టే. కానీ పెళ్లి తర్వాత కూడా ప్రేమలు పుడుతున్నాయంటూ రీసెంట్ స్టడీ తెలిపింది. అదీ కూడా ఎక్కడో కాదు.. ఆఫీస్‌లే అడ్డాగా మారుతున్నాయంటూ షాకింగ్ విషయాలు వెల్లడించింది.ప్రస్తుతం మార్కెట్‌లో రొమాంటిక్ రిలేషన్‌షిప్స్ అందుబాటులో ఉంటున్నాయి. మార్కెట్?లో ఉన్నాయంటే ఇవేమి కొనుక్కునేవి కాదు. కానీ మార్కెట్‌లో దొరికే వస్తువుల్లా మారిపోయాయి రిలేషన్?షిప్స్. ముఖ్యంగా జెన్ జి కిడ్స్ ఈ రిలేషన్ షిప్స్ ట్రెండ్స్‌ని బాగా ఫాలో అవుతున్నారు. ప్రతి వ్యక్తితోనూ వారికున్న రిలేషన్‌కి విచిత్రమైన పేర్లు పెట్టేసి ట్రెండ్ చేస్తున్నారు. తాజాగా జరిగిన సర్వే ప్రకారం.. ఆఫీసులో పనితో పాటు.. ఉద్యోగులు ప్రేమలో కూడా పడుతున్నారని.. దానికి కూడా కొన్ని కారణాలు ఉన్నాయని తెలిపింది. ఇంతకీ ఆ సర్వే ఏంటి? దానిలోని షాకింగ్ విషయాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. రిలేషన్? షిప్స్? అనేవి రోజు రోజుకి కొత్త రంగు పులుముకుంటున్నాయి. ఈ రంగుల ప్రపంచం కోసం స్కూల్, కాలేజీ రోజులకే వెళ్లక్కర్లేదు. ఆఫీసులకు కూడా వెళ్లొచ్చు. ఇది మేము చెప్పేది కాదు.. ఈ అంశంపై నిర్వహించిన అనేక పరిశోధనలు చెప్తున్నాయి. పెళ్లికానీ వారితో పాటు.. వివాహితులు కూడా ఆఫీసుల్లోని తమ సహోద్యోగులతో ప్రేమ వ్యవహారాలు నడిపిస్తున్నారని తేలింది. ఇక్కడ గుర్తించాల్సిన మరో విషయం ఏమిటంటే.. గతంలో ఇతర దేశాల్లో ఈ కల్చర్ ఉండేదని.. ఇప్పుడు ఇండియాలో కూడా ఇది సాధారణంగా మారిపోయిందని తేల్చింది. ఈ సెన్సిటివ్ అంశంపై ఫోర్బ్స్ అడ్వైజర్ 2023-24కు గానూ ఓ సర్వే నిర్వహించింది. దీనిలో భాగంగా వారు 100 మంది ఉద్యోగులలో 60 మంది ఉద్యోగులు ఆఫీసు ప్రేమలో భాగమవుతున్నారంటూ షాకింగ్ విషయాలు తెలిపింది. హైలెట్ ఏంటి అంటే వీరిలో 40 శాతం మంది తమ పార్టనర్?తో కలిసి జీవించలేకపోతున్నామనే రీజన్ చూపించి.. ఆఫీస్ రిలేషన్?లోకి వెళ్తున్నారట. అటు తమ పార్టనర్?తో పాటు.. ఇటు లవ్?లో ఉన్నవారిని మోసం చేస్తూ ప్రేమ బంధాన్ని కొనసాగిస్తున్నట్లు తేలింది. ఫోర్బ్స్ అడ్వైజర్స్ చేసిన ఈ సర్వేలో 2000 మంది ఉద్యోగులు పాల్గొనగా.. వారిలో 61 శాతం మంది ఈ తరహా రిలేషన్?లోకి వెళ్లినట్లు తెలిపారు. 50 శాతం మంది ఉద్యోగులు తమ సహోద్యోగులను ఫ్లర్ట్ చేస్తున్నట్లు తెలిపారు. ఇండియాలోని పలు నగరాల్లో ఈ ఆఫీస్ ప్రేమలు పెరిగినట్లు నివేదికలో పేర్కొన్నారు. ఇండియాలో, ప్రపంచవ్యాప్తంగా పెద్ద నగరాల్లో పని చేసే ఉద్యోగుల్లో 20 నుంచి 25 శాతం మంది తమ సహోద్యోగితో రిలేషన్ పెంచుకున్నట్లు తెలిపారు. ఆఫీస్?లో ఈ తరహా రిలేషన్స్ పెరగడానికి కొన్ని కారణాలు ఉన్నాయట. దానిలో మొదటిది ఏంటి అంటే.. ఆఫీస్ తర్వాత బయటకు వెళ్లి లవ్? లైఫ్?ని వెతుక్కోవడం కష్టమవుతుందట. అంత సమయం ఉండట్లేదు కాబట్టి.. పైగా ఆఫీస్?లోనే ఎక్కువ సమయం ఉంటారు కాబట్టి.. బయటకు వెళ్లే అవసరం లేకుండా అదే ప్రదేశంలో లవ్ లైఫ్?ని ఎంచుకుంటున్నారట. ఈ తరహా ప్రేమను కొనసాగించడం చాలా ఈజీ అని 65 శాతంమంది ఒప్పుకున్నారు.సమస్యలను ఒకరికొకరు పంచుకోవడం ప్రారంభించినప్పుడు ఈ స్నేహం మొదలవుతుందన్నారు. ఈ తరహా రిలేషన్ కొనసాగించేవారు వర్క్?ని పక్కన పెడుతున్నారా అంటే లేదట. ఇంకా త్వరగా తమ టార్గెట్స్?ని కంప్లీట్ చేస్తున్నారట. అప్పుడు తాము ప్రేమించిన వారితో ఎక్కువ సమయం గడపవచ్చని భావిస్తున్నారట. ఈ ఆఫీస్ రిలేషన్ వల్ల కుటుంబంపై కచ్చితంగా ప్రభావం ఉంటుందట. ఎందుకంటే బయట కావాల్సిన రిలీఫ్ దొరికేస్తుంటే ఇంక ఇంట్లో దాని గురించి ఆలోచించట్లేదట. పైగా ఇంటికెళ్తే ఖర్చులు, బాధలు, వంటివే ఎక్కువగా కనిపిస్తాయట. కేవలం తిని, పడుకోవడానికి ఇంటికి వెళ్లేవారు కూడా ఉన్నారు. మరి ఫ్యామిలీతో టైమ్ స్పెండ్ చేసే వీలు ఎక్కడ ఉంటుంది. ఈ ఆఫీస్ రిలేషన్స్ వల్ల సొంత ఫ్యామిలీకి దూరమవుతున్నారని గుర్తిస్తే ఈ ట్రెండ్ కాస్త కనుమరుగయ్యే అవకాశముంది. ఇది క్లాసిక్ రిలేషన్?గా చెప్పొచ్చు. ఇద్దరు వ్యక్తులు జీవితాంతం కలిసి ఉండాలని కోరుకుంటూ లేదా డేటింగ్ చేస్తూ పెళ్లి చేసుకోవాలనుకుంటే దానిని రిలేషన్?షిప్ అంటారు. దీనిలో కమిట్?మెంట్ మేజర్ రోల్ ప్లే చేస్తుంది. అలాగే ఒకరికొకరు ఇచ్చుకున్న ప్రామిస్?లను వర్క్? అవుట్ చేసేందుకు ఇద్దరు ప్రయత్నిస్తూ ఉంటారుఈ రిలేషన్?లో ఇద్దరూ ఒకరినొకరు ఇష్టపడతారు. కానీ దానికంటూ ఏమి పేరు పెట్టరు. వీరు డేట్స్?కి వెళ్తారు. రోజంతా చాటింగ్ చేసుకుంటారు. కొన్ని సందర్భాల్లో రొమాన్స్ కూడా చేసుకుంటారు. కానీ ఈ రిలేషన్?ని సీరియస్?గా తీసుకెళ్లరు. పరిస్థితులకు అనుగుణంగా తమ రిలేషన్ కొనసాగిస్తారు. ఈ రిలేషన్?లో ఇద్దరూ ప్రేమించుకుంటారు. అలాగే వీరిద్దరూ వేరే వాళ్లతో రిలేషన్?ని పెట్టుకున్నా ఎలాంటి గొడవలు లేకుండా యాక్సెప్ట్ చేస్తారు. ఈ రిలేషన్?షిప్?ని కమ్యూనికేషన్?తో, నమ్మకంతో ముందుకు తీసుకెళ్తారు. ఎలాంటి జెలసీ ఉండదు. ప్రేమించుకున్న ఇద్దరు వ్యక్తులు సిటీకి దూరంగా, విదేశాల్లో ఉంటూ తమ ప్రేమను కొనసాగిస్తే దానిని లాంగ్ డిస్టెన్స్ రిలేషన్?షిప్ అంటారు. తమ శారీరక, మానసిక రిలేషన్?ని కాల్స్, మెసేజ్?లు, వీడియో చాట్స్?తో రిప్లేస్ చేస్తారు. వాళ్లు కలిసినప్పుడు ఆ మూమెంట్?ని సెలబ్రేట్? చేసుకుంటారు. ఇద్దరు ప్రేమించుకున్న వ్యక్తులు విడిపోయేంత గొడవపడిన మళ్లీ కలిసి ఉండడాన్ని లవ్ హేట్ రిలేషన్?షిప్ అంటున్నారు. వారిపై ప్రేమను, కోపాన్ని, ఫ్రస్టేషన్?ని కూడా ఒకేలా ఎదుటి వ్యక్తికి చూపిస్తారు. క్రిస్పీగా చెప్పాలంటే వారు ఒకరికొకరు అర్థంకారు. కానీ కలిసే ఉంటారు. విడిపోయి ఉండలేరు. ఆఫీస్ కోసం తర్వగా ఇంటి నుంచి బయల్దేరడం, ఆఫీస్? నుంచి లేట్?గా రావడం వల్ల వారికి ఆఫీస్? అన్ని రకాలుగా సేఫ్ అనిపిస్తుందని తెలిపారు. ఎక్కువ సమయం ఆఫీస్?లోనే గడపడం వల్ల బంధం పెరుగుతుందట. ఆఫీస్? ఒత్తిడిలో వారికి ఈ రిలేషన్ రిలీఫ్?ని ఇస్తుందని పేర్కొన్నారు. అలాగే టెక్నాలజీ కూడా వీరి బాండింగ్ పెంచడంలో హెల్ప్ అవుతుందని.. ఇంట్లో ఉన్నా సరే ఆఫీస్ మీటింగ్ అంటూ.. వర్క్ కాల్స్ అంటూ రిలేషన్‌ని కంటిన్యూ చేయడం ఈజీ అవుతుందని గుర్తించారు. ఇంట్లో ఉండే సమయం తగ్గిపోవడం వల్ల లవ్ లైఫ్ కూడా తగ్గిపోతుంది. దానివల్ల ఆఫీస్ అఫైర్స్ పెరుగుతున్నాయట. అలాగే ఈఎంఐలు, పిల్లల టెన్షన్, ఇతర ఖర్చులు ఇంటికి వెళ్లాక పూర్తి రిలేషన్‌పై ప్రభావం చూపిస్తున్నాయట. అందుకే రిలీఫ్?కోసం ఇంటి బయట రిలేషన్‌ని కొనసాగిస్తున్నారట.

## పద్మశాలి టౌన్ షిప్‌లో ఘనంగా చాముండేశ్వరి దేవి

# దివ్య కళ్యాణ మహోత్సవం



**ఏఎస్ రావునగర్, అక్టోబర్ 03, (తెలంగాణ దిశ) :** ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని పద్మశాలి టౌన్ షిప్ లో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి చాముండేశ్వరి దేవి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. కాలనీలోని కొండ లక్ష్మణ్ బాపూజీ పార్కు రోడ్డులో గత నెల 22వ తేదీన శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గత 11 రోజులుగా అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించి ప్రత్యేక పూజలు



నిర్వహించారు. ఈ సందర్భంగా మహా చండీయాగం, శామి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీ బాలాంబిక వేద విద్య మహాపీఠం వ్యవస్థాపకులు, లక్ష్మీ గణపతి జ్యోతిష్యాలయం వ్యవస్థాపకులు, పంచాంగ నిర్ణయకర్త శతయజ్ఞ భాస్కర జంధ్యాల రాజేశ్వర శాస్త్రి, వేద జ్యోతిష్య పండితులు దేవి ఉపాసకులు, జంధ్యాల సాయి గణేష్‌శర్మ, నాగశ్రీ రామ శర్మ, విజయకుమార్ శర్మ, సూర్య శర్మల ఆధ్వర్యంలో చాముండిదేవి దివ్య కళ్యాణం మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం అమ్మవారిని కాలనీ పురవీధులలో శోభయాత్ర నిర్వహించారు. కాలనీ మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త పి. కామయ్య చౌదరి, ప్రముఖ వ్యాపారవేత్త మాధవ కిశోర శర్మ, వెల్లం దాసు మధు, రామన్న, తన్నీరు మధు, చాపల భూపేష్ నాయుడు, వీరారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రమేష్, ప్రకాష్, శ్రీనివాస్ రెడ్డి, రవీంద్రనాథ్, రవీంద్ర, రాజ్ కుమార్, నరేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభకు ఎంతగానో ఆకట్టుకున్నాయి.



# సాగు విస్తీర్ణంపై దెబ్బకొట్టిన వానలు



## యూరియా కష్టాలతో రైతుల కుదేలు

**నిజామాబాద్,తెలంగాణ దిశ:** జిల్లాలో ఈ వానకాలంలో అత్యధికంగా వరిసాగు చేశారని అధికారులు తెలిపారు. నిజాంసాగర్, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టులు ముందే నిండడంతో ఆయకట్టులో పంటల విస్తీర్ణం భారీగా పెరిగింది. అయతే ఇటీవలి వర్షాలు రైతుల ఆశలపై నీళ్లు జల్లాయి. అనేక ప్రాంతాల్ల వరినీట మునిగింది. దీనికితోడు యూరియా కొరత కూడా రైతులను వేధిస్తోంది. జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు నిండడంతో పంటల సాగు భారీగా పెరిగింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీగా ఈ పంటల విస్తీర్ణం పెరిగింది. ఆరుతడి పంటలకన్నా వరిసాగునే ఎక్కువమంది రైతులు చేశారు. జిల్లాలో పంటల విస్తీర్ణం పెరిగినట్లు ఈ క్రాప్ బుకింగ్ ద్వారా వ్యవసాయ అధికారుల సర్వే ద్వారా ప్రభుత్వానికి నివేదించారు. జిల్లాలో పంటల విస్తీర్ణం భారీగా పెరిగిన రుణాల పంపిణీ మాత్రం అనుకున్నవిధంగా జరగలేదు. ఇప్పటి వరకు 50శాతంలోపే రుణపంపిణీ చేశారు. జిల్లాలో భారీ వర్షాలు పడి పంటల విస్తీర్ణం పెరిగినప్పటికీ రుణ పంపిణీ మాత్రం లక్ష్యాలకు అనుగుణంగా జరగడంలేదు. మే నుంచి సెప్టెంబరు వరకు వానకాలం పంటల రుణాలు ఇవ్వాల్సి ఉన్న ఆగస్టు చివరి నాటికి 50శాతం రుణాలను కూడా పంపిణీ చేయలేదు. జూన్ నుంచి సెప్టెంబరులోపు వందశాతం పంట రుణాలను రైతులకు అందించాలని బ్యాంకుల వారీగా లక్ష్యాలను నిర్ణయించారు. దీనికితోడు ఇటీవల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వేసిన పంటలు నీట మునిగాయి. ఇప్పటి వరకు ఎన్నిమార్లు సమీక్షించినా వానకాలం పంట రుణాలు మాత్రంలక్ష్యం చేరలేదని అంటున్నారు లక్ష్యంలో 50శాతం మేరకు పంపిణీ చేశారు. ఈ నెలాఖరులో వానకాలం పంట రుణాల పంపిణీ కాలం ముగుస్తోంది. ఇంకా మూడు వారాలే గడువు ఉన్న ఇప్పటి వరకు మాత్రం ఏ బ్యాంకు కూడా లక్ష్యాలను చేరుకోలేదు. సెప్టెంబరు నెలంతా రుణాల పంపిణీ చేసిన 70శాతంలోపే పంట రుణాలు రైతులకు అందే అవకాశం ఉంది. బ్యాంకుల ద్వారా రుణాలు అందకపోవడం వల్ల రైతులు ఇతర మార్గాల్లో పంట రుణాలను తెచ్చుకుని పెట్టుబడి పెడుతున్నారు. ఇకపోతే ఆరుతడి పంటలపై ప్రభుత్వం ఎంతగా ప్రచారం చేస్తున్నా.. రైతులు వరికే మొగ్గు చూపుతున్నారు. వాణిజ్య పంటలు, సేంద్రియ పంటలకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. దీనికితోడు కోతుల భయంతో ఎక్కువమంది వరినే వేస్తున్నారు.జిల్లాలో అత్యధికంగా ఈ వానకాలంలో వరిసాగువైపు రైతులు మొగ్గుచూపారు. బోధన్ డివిజన్ పరిధిలో జూన్, జూలై నెలలో వరినాట్లు పూర్తిచేశారు. నిజామాబాద్, ఆర్మూర్ డివిజన్ పరిధిలో ఆగస్టు నెలలో ఎక్కువగా ఈ పంటను వేశారు. ఆరుతడి పంటలు ముఖ్యంగా మొక్కజొన్న, సోయా ఎక్కువగా సాగుచేశారు. వర్షాలు ఎక్కువగా ఉండడం వల్ల ఎక్కువ మొత్తంలో ఇతర పంటలను సాగుచేయలేదు. వర్షాలు ఉండడం వల్ల ఈ వానకాలంలో వరిసాగు ఎక్కువగా జరిగినట్లు ఏఈవోలు నిర్వహించిన క్రాప్ బుకింగ్ సర్వేలో బయటపడింది. ఈ వానకాలంలో పసుపు సాగు కూడా 22వేల ఎకరాల్లో చేశారని అంటున్నారు. .జిల్లాలో ఈ వానాకాలంలో సాగు బాగా పెరిగిందని జిల్లా వ్యవసాయ అధికారులు తెలిపారు. రైతులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను శాఖ తరఫున చేశామన్నారు. శ్రీరామ్‌సాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టులు నిండడం వల్ల భూగర్భ జలాలు భారీగా పెరిగాయి. భారీ వర్షాలతో అన్ని చెరువులు జూలై నెలలోనే నిండడంతో సెప్టెంబరు మొదటి వారం వరకు ఆరుతడి పంటలతో పాటు వరిసాగును ఎక్కువమంది రైతులు చేశారు. ఆరుతడి పంటలకు అవకాశం లేకపోవడంతో రైతులు వరిసాగువైపే మొగ్గుచూపారు. ఈ సంవత్సరం ఎక్కువ మొత్తంలో వరిసాగు కావడం వల్ల జిల్లా యంత్రాంగా నికి సవాల్‌గానే మారనుంది. ఈ సంవత్సరం సాగు విస్తీర్ణం పెరగడం వల్ల ధాన్యం కొనుగోలు భారీ మొత్తంలో ఏర్పాటు చేస్తే తప్ప కొనే పరిస్థితి లేదు.

# తురకపాలెం మరణాలపై కొనసాగుతున్న మిస్టరీ!

గుంటూరు,తెలంగాణ దిశ:గుంటూరు జిల్లా తురకపాలెంలో వరుస మరణాలు సంచలనంగా మారాయి. అధికారులను పరుగులు పెట్టించిన ఘటను అసలు కారణం ఏంటనేది ఇంత వరకు వెలుగులోకి రాలేదు. ఎన్ని రకాల పరీక్షలు చేస్తున్నా ప్రయోజనం లేదు. దీంతో స్థానికంగా ఉన్న ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఢిల్లీ నుంచి వచ్చిన జాతీయ వ్యాధి నియంత్రణ బృందం అక్కడమరికొన్ని పరీక్షలు చేస్తోం ది. అసలు విషయం గుర్తించే పనిలో ఉంది. ఓవైపు వైద్య పరీక్షలు కొసాగిస్తూనే మరోవైపు ఇతర కారణాలపై అధికారులు ఆరా తీశారు. ఈ క్రమంలోనే కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో ఈ మిసరీ మరణాల కేసు మరో మలుపు తిరిగేటట్టు కనిపిస్తోంది. ఆర్ఎంపీ వైద్యుడి నిర్లక్ష వైద్యం కారణంగానే ఇదంతా జరిగిందనే అనుమానాన్ని అధికారులు వ్యక్తం చేస్తున్నారు. కాలం చెల్లిన సెలైన్ వాడకం, మితి మీరిన డోస్‌లో మందులు ఇవ్వడంతో ఇలాంటి పరిస్థితి వచ్చిందా అన్న కోణంలో దర్యాప్తు ప్రారంభించారు.తురకపా లెంలో జ్వరం వచ్చిన తర్వాత చాలా మంది బాధితులు అనుమానిత ఆర్ఎంపీ వద్దే చికిత్స చేయించుకున్నారని తెలుస్తోంది. వారికి చికిత్స చేసే క్రమంలో కాలం చెల్లిన సెలైన్‌తోపాటు, మోతాదుకు మించిన యాంటీబయాటిక్స్ వాడినట్టు అధికారులు గుర్తించారు. ఈ చర్యల వల్ల బాధితులకు జ్వరాలు తగ్గకపోవడంతోపాటు ప్రాణాంతకంగా మారినట్టు భావిస్తున్నారు. పరిస్థితి చేయి దాటిపోయిన తర్వాత వాళ్లంతా వేర్వేరు ఆసుపత్రులను ఆశ్రయించారని తెలుస్తోంది. కుటుంబ సభ్యులు, గ్రామస్థులతో మాట్లాడిన తర్వాత అధికారులు ఆర్ఎంపీ వైద్యంపై క్లారిటీకి వచ్చారు. దీంతో ఆర్ఎంపీ నిర్వహిస్తున్న క్లినిక్‌లో జిల్లా వైద్యాధికారులు తనిఖీలు చేపట్టారు. ఈక్రమంలో యాంటీబయోటిక్ మందులు గుర్తించారు. అనంతరం క్లినిక్‌ను సీజ్ చేశారు. ప్రస్తుతం అధికారుల అదుపులోనే ఆర్ఎంపీ ఉన్నారు. చేసిన వైద్యంపై ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి వైద్యం ఎవరు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు. తురకపాలెంలో గ్రామంలోని ఓ ఆర్ఎంపీ నడుపుతోన్న క్లినిక్‌ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయలక్ష్మి సీజ్ చేశారు. మృతుల్లో కొందరు ఆర్ఎంపీ వద్దే తొలుత చికిత్స పొందినట్లు గుర్తించారు. అధిక మోతాదులో యాంటీబయాటిక్స్‌ను బాధితులకు ఆర్ఎంపీ ఇచ్చినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అంతేకాదు, ఎక్కువగా సెలైన్ల వాడకం కూడా ఇన్‌ఫెక్షన్‌కు కారణమని భావిస్తున్న అధికారు లు.. ఆర్ఎంపీ క్లినిక్‌ను సీజ్ చేసినట్టు వెల్లడించారు. అయితే, ఈ స్థానికులు మాత్రం ఆ ఆర్ఎంపీ వైద్యంపై విశ్వాసం వ్యక్తం చేయడం గమనార్హం. గత పదేళ్లుగా అతడు తమకు వైద్యం చేస్తున్నాడని, ఎప్పుడూ ఏం కాలేదని చెబుతున్నారు. తమ పిల్లలకు జ్వరం వచ్చినా ఆయన దగ్గరకే వెళ్తామని, చుట్టుపక్కల పది గ్రామాల్లో అతడు వైద్యం చేస్తున్నాడని అంటున్నారు.దాదాపు మూడు వేల జనాభా ఉన్న పల్నాడు జిల్లా తురకపాలెం గ్రామంలో గత ఐదు నెలల్లోనే 28 మంది చనిపోయినట్టు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఇటీవల వెల్లడించారు. జులై, ఆగస్టులోనే 20 మంది వరకు మరణించారు. పలువురు అతి ప్రమాదకరమైన 'మెలియాయిడోసిస్' అనే ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతు న్నట్టు తెలుస్తోంది. గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ఆరుగురిలో ఒకరికి 'మెలియాయిడోసిస్' పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యి ంది. కానీ, మెలిన్ అనే బ్యాక్టీరియా వల్లే ఈ మరణాలు చోటుచేసు కుంటున్నాయని అధికారులు చెబుతున్నారు. గ్రామంలో వైద్య శిబిరం కొనసాగుతుండగా.. గ్రామస్థులకు స్వయంగా ప్రభుత్వమే ఆహారం, తాగునీరు అందజేస్తోంది. అటు, పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టారు. మరోవైపు, తురకపాలెంలో పరిస్థితి అదుపులోకి వచ్చిందని జీజీహెచ్ వైద్యులు తెలిపారు. మెలియాయిడోసిస్ లక్షణాలతో ఆసుపత్రి చేరిన ఇద్దరు కోలుకోవటంతో వారిని డిశ్చార్జ్ చేశామని చెప్పారు. మరికొందరు అనుమానితుల నివేదికలురావాల్సి ఉందని పేర్కొన్నారు. అటు, ఎన్‌సీడీసీ ఆధ్వర్యంలోని వైద్య నిపుణుల బృందం కూడా గ్రామంలో పర్యటించి, గ్రామస్థులు ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసింది.

# దేశాన్ని దారిలో పెట్టాల్సిన బాధ్యత యువతదే !



ఒకప్పుడు జాతీయ రాజకీయాల్లో దక్షిణాది నేతలదే హవాగా ఉండేది. ఇప్పుడు అంతగా కనిపించడం లేదు. ముఖ్యంగా తెలుగు వారు జాతీయ రాజకీయాల్లో అరుదుగా ఉన్నారు. క్రమంగా ఒక్కొకరే కనుమరుగు అవుతున్నారు. కొత్త తరం రావాల్సి ఉన్నా రావడంలేదు. యువత రాజకీయాల్లో రాణించాల్సి ఉంది. దేశం అనేక సమస్యలు ఎదుర్కొంటున్న వేళ కొత్త తరాన్ని ఆహ్వానించాలి. రాజకీయాల్లో కూడా రిజర్వేషన్లు రావాలి. రిజర్వేషన్లు వస్తేనే పదవులు పట్టుకుని వేలాడుతున్న వారి స్థానంలో కొత్త రక్తం వస్తుంది. సర్పంచ్ నుంచి, ఎమ్మెల్యేలు, ఎంపిలకు కాలపరిమితి విధించుకోవాల్సి ఉంది. దేశం మూస పద్దతిలో నడవడం వల్లనే బంగ్లాదేశం, నేపాల్‌లో తిరుగుబాట్లు వచ్చాయి. నేపాల్‌లో యువతే ముందుకు కదిలింది. రాజకీయ స్వార్థంతో తీసుకున్న నిర్ణయాలను నిరసించడం ద్వారా దేశాన్ని కదిలించారు. దేశం ఏదైనా పదవీకాంక్షతో చేస్తున్న రాజకీయాల వల్ల ఆ దేశం పురోగమించడం లేదు. మనదేశంలోనూ ఇలాంటి సమస్యలే ఉన్నాయి. వీటిని నిలదీయాల్సి ఉంది. అందువల్ల యువతరం కొత్త ఆలోచనలతో రాజకీయాల్లో అడుగు పెట్టాల్సి ఉంది. పివి నరసింహారావు, జైపాల్ రెడ్డి, పర్వతనేని ఉపేంద్ర, సీతారాం ఏచూరి, సురవరం సుధాకర్ రెడ్డి లాంటి నేతల మరణం తరవాత అంతగా ప్రభావితం చేయగలిగిన నేతలు రావడం లేదు. వెంకయ్యనాయుడు పదవీ విరమణ తరవాత రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉన్నారు. దీంతో తెలుగువారి పాత్ర అంతకంతకూ కనుమరుగు అవుతోంది. ముఖ్యంగా జాతీయ రాజకీయాల్లో తెలుగు వారి పాత్ర లేకుండా పోతోంది. పూర్వపు ఎన్‌డిఎలో చంద్రబాబు నాయుడు కన్వీనర్‌గా బాగానే రాణించారు. ఒకప్పుడు ప్రధాని, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదిగిన నేతలు ఇప్పుడు అక్కడ కనిపించడం లేదు. చక్రం తిప్పే స్థాయి నుంచి ..ఇప్పుడంతా తెరమరుగు అవుతూ వచ్చారు. గతేడాది సీతారాం ఏచూరి మరణం, మొన్నీ మధ్యనే వయోభారంతో సురవరం సుధాకర్ రెడ్డిల మరణంతో జాతీయస్థాయిలో నిలువగలిగిన నేతలు లేకుండా పోయారు. జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఎర్రసూరీడు ఏచూరీ కూడా అస్తమించి ఏడాది కావస్తోంది. ఇంతకాలం ఓ తెలుగు నేత ఉన్నాడన్న ధీమా ఉండేది. చిమ్మ చీకటిలో మిణుమిణుకుమంటూ కనిపించే మిణుగురు పురుగులా సీతారం ఏచూరీ కనిపించేవారు. ఆయన జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఒకప్పుడు సర్వేపల్లి రాధాకృష్ణ, నీలం సంజీవరెడ్డి, పివి నరసింహారావు, కోట్ల విజయ భాస్కర్ రెడ్డి వంటి ఉద్దండులు జాతీయ రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారు. తరవాత జైపాల్ రెడ్డి, విద్యాసాగర్ రావు, వెంకయ్యనాయుడు, సురవరం సుధాకర్ రెడ్డి, సీతారాం ఏచూరిలు కనిపించేవారు. ఇప్పుడు ఒక్కోక్కరే అదృశ్యమవుతూ వచ్చారు. ఉపరాష్ట్రపతి పదవి విరమణ తరవాత వెంకయ్య నాయుడు కూడా జాతీయ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కరీంనగర్‌కు చెందిన సిహెచ్ విద్యాసాగర్ రావు కూడా గవర్నర్ పదవి తరవాత ఇంటికే పరిమితం అయ్యారు. సురవరం సుధాకర్ రెడ్డి కూడా సిపిఐ క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నాక, ఇటీవలే మరణించారు. నిజానికి కెసిఆర్ జాతీయ రాజకీయాల్లో కొనసాగివుంటే మంచి నేతగా రాణించేవారు. ఆయన కూతురు కవితను జాతీయ రాజీయాల్లో కొనసగించినా ఆమె మంచి పట్టు సాధించేవారు. ఎందుకంటే కవిత మంచి ఇంగ్లీష్, హిందీ, ఉర్దూలలో మాట్లాడగలిగే సత్తా ఉన్న నేత. కానీ కెసిఆర్ ఎందుకనో ఆ వైపుగా ఆలోచించలేదు. ఇవాళ ఆమె ఢిల్లీ రాజకీయాల్లో ఉండివుంటే బిఆర్ఎస్‌కు ఇప్పుడీ దుర్గతి పట్టివుండేది కాదు. కెసిఆర్ స్వార్థ, కుటుంబ రాజకీయాల్లో పడిపోవడం వల్ల తనకున్న అవకాశాలను కోల్పోయారనే చెప్పాలి. తెలంగాణ సాధించిన తరవాత కుటుంబ రాజకీయాలను పక్కన పెట్టివుటే కెసిఆర్ అద్భుతంగా రాణించే వారు. భాషాపటిమ, వాక్చాతుర్యం కూడా అద్భుతంగా ఉన్న నేతగా కెసిఆర్ దేశ ప్రజలకు సుపరిచితం. కుటుంబ రాజకీయాలతో ఆయన తనకున్న ఇమేజ్‌ను దెబ్బ తీసుకున్నారు. లేకుంటే జాతీయ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగేవారు. నిబద్ద రాజకీయాలు నడపకుంటే రాణించడం కష్టం. నిజాయితీ కూడా చాలా ముఖ్యం. అది లేకుంటే ఎంతటివారైనా కాల ప్రవాహంలో కొట్టుకు పోతారు. కెసిఆర్ తనయ కవిత కూడా మంచి వక్త. ఎంపిగా ఆమె బాగా రాణించారు. కానీ లిక్కర్ స్కామ్ ఆమె రాజకీయ ప్రస్థానంపై బురద జల్లింది. ఆ మరకను చెరిపేసుకోవడం అసాధ్యం. దీంతో ఆమె కూడా ఇక రాణించడం కష్టం. జాగృతి పేరుతో ఆమె రాజకీయాలు చేస్తున్నా..తెలంగాణలో ఆ కుటుంబం మొత్తం అవినీతి పంకిలంలో మునిగిన కారణంగా వారిని నమమడం కూడా కష్టమే. మొత్తంగా ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో తెలుగువారు లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. దీనిని పూడ్చాల్సిన బాధ్యత మనపైనే ఉంది. జాతీయ రాజకీయాల్లో మనపాత్ర లేకుంటే ఉత్తరాది వారి పెత్తనం సాగనుంది. ఇప్పటికే బిజెపిలో కేవలం గుజరాత్ పెత్తనమే సాగుతోంది. దేశంపై వారిద్దరే అజమాయిషీ చెలాయిస్తున్నారు. అమిత్ షాకు ఇంగ్లీష్ అంతగా వచ్చినట్లు ఎక్కడా చూడలేదు. కానీ హోంమంత్రిగా నెట్టుకు వస్తున్నారు. జాతీయ రాజకీయాల్లో రాణించాలంటే హిందీ, ఆంగ్లంపై పట్టుతో ముందుకు సాగాల్సి ఉంటుంది. అలాగే దేశ రాజకీయాలను ఔపోసన పట్టాలి. సమస్యలపై అవగాహన ఉండాలి. వాటిపై పోరాటం చేసే సత్తా ఉండాలి. అప్పుడే రాణించగలరు. తెలుగుదేశం నుంచి కేంద్ర విమానాయన మంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్మోహన్ నాయుడు కొంత లోటు పూడ్చే అవకాశాలు లేకపోలేదు. అయితే పార్టీ ఆయనకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చినప్పుడే ఇది సాధ్యం. ఎందుకంటే రామ్మోహన్ నాయుడు కూడా బాగా చదువుకున్న వాడే కాకుండా యువకుడు. చంద్రబాబు ఆయనకు బాగానే ప్రోత్సాహం ఇస్తున్నారు. ఇంగ్లీష్, హిందీలపై బాగా పట్టు సాధించారు. సమస్యలపై అవగాహన ఉంది. అనర్గళంగా మాట్లాడే స్వభావం ఉంది. పార్లమెంటులో చర్చల్లో ఆయన బాగా రాణిస్తున్నారు. ఢిల్లీ స్థాయిలో పార్టీ వ్యవహారాల్లో కూడా రామ్మోహన్ నాయుడును ప్రోత్సహిస్తే తెలుగుదేశం పార్టీకి మంచి బలం లభించగలదు. తెలంగాణ కు చెందిన కెఆర్ సురేశ్ రెడ్డి కూడా మంచి వక్త. హిందీ, ఇంగ్లీష్‌లలో కూడా ఆయన దిట్ట. కానీ బిఆర్ఎస్ ఆయన వాణిని వినియోగంచు కోవడం లేదు.

## మేం పార్టీ మారలేదండి....

**హైదరాబాద్,తెలంగాణ దిశ:**తెలంగాణ రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపుల వ్యవహారం వివాదాస్పదమైంది. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. దీంతో బీఆర్ఎస్ నుంచి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు అధికర కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీనిపై బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎన్నిక రద్దు చేయాలని కోరింది. కోర్టు చర్య తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఆదేశించింది. స్పీకర్ జాప్యం చేయడంతో బీఆర్ఎస్ నేతలు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీంతో సుప్రీంకోర్టు పార్టీ మారిన ఎమ్మెల్యేపై చర్యలకు గడువు విధించింది. దీంతో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఇటీవలే నోటీసులు జారీ చేశారు. దీంతో పది మంది ఎమ్మెల్యేలు తాజాగా స్పీకర్ నోటీసులకు వివరాణ ఇచ్చారు. అయితే విశేషం ఏమిటంటే పది మంది ఎమ్మెల్యేల్లో 8 మంది తాము పార్టీ మారలేదని వివరణ ఇవ్వడం ఇప్పుడు ఆశ్చరకరంగా మారింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని ప్రతిపక్షం ఆరోపించింది. ఫిరాయింపు నిరోధక చట్టం ప్రకారం, వారిని అనర్హులుగా ప్రకటించాలని పిటిషన్లు దాఖలయ్యాయి. సుప్రీంకోర్టు గత జులై 31న తీర్పు ఇచ్చి, స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఆదేశాలు ఆలస్యాన్ని విమర్శించి, పార్లమెంట్‌కు ఈ విధానాన్ని పునర్విచారించాలని సూచించింది. ఫిబ్రవరి నుంచి నోటీసులు జారీ అయ్యాయి, ఇది రాజకీయ ఒత్తిడిని పెంచింది. ఈ కేసు రాష్ట్రంలో పార్టీ మార్పులకు ఆటంకం కల్పుతున్నట్లు కనిపిస్తోంది.ఎనిమిది మంది ఎమ్మెల్యేలు లిఖితపూర్వకంగా స్పీకర్‌కు సమాధానాలు ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడం నియోజకవర్గాల అభివృద్ధి కోసమేనని, పార్టీ సభ్యత్వం మారలేదని చెప్పారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలే యాదయ్య, గూడెం మహిపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీ వంటివారు బీఆర్ఎస్ సూత్రాలకు నిబద్ధులమని పేర్కొన్నారు. కొందరు తమ ఫొటోలను మార్ఫింగ్ చేశారని, సీఎంతో కలయికలు గౌరవార్థమేనని వివరించారు. ఇక దానం నాగేందర్, కడియం శ్రీహరి మాత్రం మరిన్ని రోజులు కావాలని కోరారు. 8 మంది ఎమ్మెల్యేకు ఇందుకు ఆధారాలు కూడా చూపించారు. స్పీకర్ వాటిని ఫిరాయి ంపు ఆరోపణలుచేసినవారికిపంపారు.కొందరు ఎమ్మెల్యేలకు ప్రభుత్వ పదవులు లభించాయి. పోచారం శ్రీనివాస్‌రెడ్డికి వ్యవసాయ సలహాదారు పాత్ర, అరికెపూడి గాంధీకి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ స్థానం ఇచ్చారు. ఇది బీఆర్ఎస్‌లో ఆగ్రహాన్ని రేకెత్తించింది. గతంలో అరికెపూడి గాంధీ బీఆర్ఎస్‌పై తీవ్రవ్యాఖ్యలు చేసి,పార్టీలో బ్రోకర్లు ఉన్నారనిఅన్నారు. కానీఇప్పుడు బీఆర్ఎస్ లోనే ఉన్నామని చెప్పడం మాట మార్పుగా కనిపిస్తోంది. పాడి కౌశిక్‌రెడ్డి వంటి నాయకులు సవాల్ విసిరారు. ఈ పదవులు ఫిరాయింపు ఆరోపణలను మరింత బలపరుస్తున్నాయి, ఎందుకంటే అవి ప్రతిపక్షాలకు కేటాయించాల్సిన వి.స్పీకర్ ప్రసాద్ కుమార్ ఒక్కొక్కరినీ విచారించనున్నారు. బీఆర్ఎస్ ప్రతినిధు లు, ఎమ్మెల్యేలు, న్యాయవాదులు హాజరుకావాలి. విచారణలు ఆలస్యం చేయకుండా చూడాలని స్పీకర్ హెచ్చరించారు. ఈ ప్రక్రియ బీఆర్ఎస్‌కు ప్రయోజనం కలిగించవచ్చు, ఎందుకంటే ఫిరాయింపులు ఆగిపోయాయి. మొత్తంగా, ఈ కేసులు తెలంగాణలో రాజకీయాలను మార్చవచ్చు. అనర్హత తీర్పు వచ్చిన తర్వాత ఉప ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.

# రుతుపవనాల తీరు మారిందా?





## వానలు ఎందుకు ఎక్కువ పడుతున్నాయి...

భారతదేశంలో రుతుపవనాలు తీవ్రంగా మారాయి. అసాధారణ వర్షాల వల్ల దేశంలోని సగం ప్రాంతం వరదల్లో చిక్కుకుంద. పంజా బ్‌లో 1988 తర్వాత అత్యంత తీవ్ర స్థాయిలో వరదలు కనిపిస్తు న్నాయి.పంజాబ్, హరియాణా, రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో 24 గంటల వ్యవధిలోనే సాధారణం కంటే 1000 శాతానికి మించి అధికంగా వర్షాలు పడ్డాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. వాయువ్య భారతదేశంలో ఆగస్టు 28 సెప్టెంబర్ 3 మధ్యన వర్షపా తం సగటు కంటే 180 శాతం ఎక్కువగా ఉంది.దక్షిణ భారతదేశంలో ఇదే కాలంలో కురిసిన వర్షం సగటు వర్షపాతం కంటే 73 శాతం ఎక్కువగా ఉంది.ఈ వారంలో దేశంలోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.వర్షాలు, వరదల కారణంగా దేశంలోని అనేక ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడ్డాయి. వరద లు పోటెత్తాయి. గ్రామాలు, పట్టణాలు నీట మునిగాయి. వందల మంది మరణించారు.పర్యావరణ మార్పుల కారణంగా రుతు పవ నాల తీరు మారుతోంది.ప్రస్తుతం గాలిలో తేమ శాతం పెరుగుతోం దని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.భూతాపం పెరగడం వల్ల హిందూ మహా సముద్రం, అరేబియా సముద్రం నుంచి వేడి గాలులు వస్తున్నాయి. అందుకే గాలిలో తేమ శాతం పెరుగుతోంది.గతంలో జూన్, జులై, ఆగస్ట్, సెప్టెంబర్‌లో రుతుపవనాలు స్థిరంగా వ్యాపించ డం.. వాటి వల్ల వర్షాలు సమానంగా కురవడం జరిగేది.అయితే ప్రస్తుతం పొడి వాతావరణం కొంతకాలం కొనసాగిన తర్వాత కొద్ది ప్రాంతంలో ఒకేసారి పెద్దమొత్తంలో వర్షాలు కురుస్తున్నట్లు తాము గుర్తించామని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.తేమతో నిండిన భారీ మేఘాలు పర్వత ప్రాంతాల్లో కొండలను తాకినప్పుడు చిన్న ప్రాంతంలో పెద్ద వర్షం పడుతోందని నిపుణులు చెబుతున్నారు. దీన్నే క్లౌడ్ బరస్ట్‌గా వ్యవహరిస్తున్నారు.ఆగస్ట్ మొదటి వారంలో హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, కశ్మీర్‌లో భారీ వరదలు వచ్చి కొన్ని ఊళ్లు కొట్టుకుపోవడానికి ఇదే ప్రధాన కారణం.అయితే హిమాలయ రాష్ట్రాల నుంచి దక్షిణాది వైపు వెళ్తే భారీ వర్షాలు, వరదలకు వేరే కారణాలు కనిపిస్తాయి.ఆగస్ట్‌లో పంజాబ్, హరియాణా, దిల్లీని భారీ, అతి భారీ వర్షాలు ముంచెత్తాయి.భారత ఉపఖండంలో ఇప్పటికే ఉన్న రుతుపవన వ్యవస్థ, వెస్టర్న్ డిస్టర్బెన్సెస్ (మధ్యధరా ప్రాంతంలోఏర్పడే అల్పపీడనాలు, తుపానులు) తూర్పు వైపు ప్రయాణించేటప్పుడు కలవడం వల్ల ఇలా జరుగుతోందని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.స్టర్న్ డిస్టర్బెన్సెస్ తరచూ పైవాతావరణంలో భారీ మొత్తంలో చల్లని గాలులను మోసుకెళ్తుంది. కింది వాతావరణంలో రుతుపవనాలు మోసుకెళ్లే వేడి గాలులు, తేమ నిండిన గాలులను ఇవి కలిసినప్పుడు వాతావరణం తీవ్రంగా మారిపోతుంది."రుతుపవనాలు, వెస్టర్న్ డిస్టర్బెన్సెస్ మధ్య అరుదైన వాతావరణ కలయిక ఫలితం ఇది" అని బ్రిటన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ రీడింగ్‌లో వాతావరణ శాస్త్ర విభాగంలో రీసెర్చ్ సైంటిస్ట్ అక్షయ్ దేవరస్ చెప్పారు.ఉత్తరాది రాష్ట్రాలతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు ప్రధాన కారణం రుతుపవనాలు, వెస్టర్న్ డిస్టర్బెన్సెస్ కలయికేనని భారత వాతావరణ శాఖ నిర్ధరించింది. "రుతుపవనాలు విస్తృతంగా వ్యాపించి ఉన్నప్పుడు ఇలాంటి కలయిక అసాధారణం. ఎందుకంటే ఈ సమయంలో వెస్టర్న్ డిస్టర్బెన్సెస్ ఉత్తర దిశగా ప్రయాణిస్తాయి" అని దేవరస్ చెప్పారు.ప్రపంచవ్యాప్తంగా పడమర నుంచి తూర్పుకు వీచే బలమైన గాలులే దీనికి కారణమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.గ్లోబల్ వార్మింగ్ కారణంగా ఈ గాలుల మార్గం అనూహ్యంగా మలుపులు తిరుగుతోంది. అంటే ఇవి అంతకు ముందు తమదైన సహజ మార్గంలో వీయడం లేదు.ఇది మిగతా వాతావరణ వ్యవస్థలపైనా ప్రభావం చూపుతోంది. గాలులు వీచే దిశ మారడం వల్ల ప్రపంచవ్యాప్తంగా అసాధారణ వాతావరణ పరిస్థితులు ఏర్పడుతున్నట్లు అధ్యయనాల్లో తేలింది.భారత్‌లోనూ ఇటీవల ఈ పరిస్థితులు కనిపిస్తున్నాయి.దిశ మార్చుకున్న గాలులు ఉత్తరం వైపు వెళ్లాల్సిన వెస్టర్న్ డిస్టర్బెన్సెస్‌ను తూర్పు వైపు మళ్లించాయి."ప్రపంచవ్యాప్తంగా గాలుల దిశ స్థానిక రుతుపవనాల గతిశీలతను ఎలా మారుస్తుందో చెప్పడానికి ఇది సూచిస్తుంది" అని దేవరస్ చెప్పారు.భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో అధిక వర్షపాతం వల్లనే వరదలు ఏర్పడుతున్నాయి. అయితే ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటానికి ఇతర కారణాలు కూడా ఉన్నాయి.హిమాలయాలో ఉద్భవించే నదులకు దిగువన ఉన్న ఉత్తర భారతదేశం, పాకిస్తాన్‌లోని అనేక ప్రాంతాలు క్లౌడ్ బర్స్ట్, వర్షాలు లేనప్పుడు కూడా వరదల బారిన పడ్డాయి.హిమనీనదాలు వేగంగా కరగడం, అవి వేగంగా ప్రవహించడం వల్ల భూగర్భ సరస్సులు పైకి వచ్చి ఆ ప్రవాహాలను అడ్డుకోవడం వల్ల కృత్రిమ సరస్సులు ఏర్పడటం, వాటి వల్ల వరదలు వస్తున్నట్లు శాస్త్రవేత్తలు విశ్లేషిస్తున్నారు.కచ్చితమైన కారణాలు తెలియనప్పటికీ, గ్లోబల్ వార్మింగ్ వల్ల వేగంగా కరుగుతున్న హిమనీనదాలు, కరిగిపోతున్న మంచు క్షేత్రాలు లాంటివి పర్వత ప్రాంతాల్లో అస్థిర వాతావరణ పరిస్థితుల్ని సృష్టిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు.పర్వతాల్లో వాలుగా ఉండే ప్రాంతాలను స్థిరంగా ఉంచడానికి మంచు సిమెంట్‌లాగా పని చేస్తుంది.వర్షాలు కురిస్తే ఈ పరిస్థితి మారుతుం ది. భూతాపం కారణంగా ఎత్తైన ప్రాంతాల్లో ఎక్కువగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఇక్కడ నీరు ఇంకడం వల్ల నేల మెత్తగా మారుతుంది. దీంతో పర్వతాలు గట్టిదనాన్ని కోల్పోతున్నాయని నిపుణులు చెబుతున్నారు."వర్షం కురిసి, భారీ మొత్తంలో నీరు వరదగా ప్రవహించినప్పుడు ఒకటి రెండు రోజుల్లో పర్వాతాల్లో మంచు అంతా కరిగిపోవడాన్ని మేం చూస్తున్నాం" అని గ్రాజ్ యూని వర్సిటీలో జియో సైంటిస్ట్ జాకబ్ స్టైనర్ అన్నారు. భూతాపం పెరగడం వల్ల వాతావరణంలో సంభవిస్తున్న మార్పులకు తోడు మనుషుల చర్యలు కూడా వరదలకు కారణమవుతున్నాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.పర్వతాలు, మైదాన ప్రాంతాల్లో నదుల ప్రవాహాన్ని అడ్డుకుంటూ అనేక నిర్మాణాలు జరుగుతున్నాయి. నదీ తీరాల వెంబడి జరుగుతున్న ఆక్రమణలు కూడా దీనికి కారణంగా మారుతు న్నాయి.పర్వత ప్రాంతాల్లో రహదారులు, సొరంగాలు, జల విద్యుదు త్పత్తి కేంద్రాల నిర్మాణం వంటి వాటి వల్ల పర్వతాలు బలహీనప డుతున్నాయి.

## జ్ఞాన సముపార్జన ముఖ్యం

**తిరుమల,తెలంగాణ దిశ:**మన జ్ఞానం అందరికీ ఉపయోగపడాలి. ఎందుకంటే మనం సాధించా లనుకొన్న కార్యంలో సన్నిహితులు మనకు సహాయం చేస్తారు. అప్పుడు మన సాధన సులువవుతుంది. జ్ఞానాన్ని సముపా ర్జించాలి. అదే మనకు మార్గదర్శనం చేస్తుంది. అది మనవరకే కాకుండా నలుగురితో పంచుకోవాలి. నువ్వు ఈ కార్యం సాధించగలవు అంటూ హితులు, మిత్రులు, సహచరులు ధైర్యం చెబితేనే హనుమ సముద్రం దాటి లంకకు చేరి కార్యం సాధించుకొని వచ్చి 'చూశాను సీతను' అనగలిగాడు. మనం ఏదైనా గొప్ప కార్యాన్ని తలపెట్టి పూర్తి చేయాలనుకొంటే మనకో మంచి స్నేహితుడు ఉండాలి. అతడు విమర్శకుడు, మార్గదర్శకుడైతే ఎన్నో మంచి మాటలను ఉపదేశిస్తాడు. అప్పుడు మనం అనుకొన్న సాధన సఫలమై తీరుతుంది.

మనందరిలో ప్రత్యేకత ఉంది. కానీ, దాన్ని కనిపెట్టే తీరిక ఓపిక ఉంటే ఏది సాధించడంలో నైనా మనలో ప్రాజ్ఞత వికసిస్తుంది. సూర్యవంశానికి చెందిన భగీరథుడు సగరుడి వారసులకు ఉత్తమ గతులను కలగజేసేందుకు దివిజ గంగను భువికి తెచ్చే మహా ప్రయత్నం చేశాడు. ఈ సాధననే భగీరథ సాధన అన్నారు. ప్రతి మనిషీ అద్భుతంగా జీవించాలని ఆదిశంకరాచార్యులు తరచూ అనేవారట. అలా బతికితే ప్రతి రోజూ సాధనకు మనసు ఉరకలు వేస్తుంది. రాబోయే రోజులన్నీ ఆశాజ్యోతులవుతాయి. ఆదిశంకరులు దేశాన్ని మొత్తం కాలినడకన పర్యటించి తాను తలపెట్టినట్లు నాలుగు పీఠాలను నెలకొల్పగలిగారు. పాశ్చాత్య పురాణాల్లోని నాయకులు కండబలం కలవారు. మన భారతీయ ఇతిహాసాల్లో ధీరులు నైతికంగా ధార్మికంగా బలవంతులు. కండబలం కంటే గుండెబలం మనోబలం శక్తిమంతమైనవి.

# జపాన్‌లో కొత్త రికార్డు..

## లక్షకు చేరిన 100 ఏళ్లు దాటిన వృద్ధుల సంఖ్య



టోక్యో: జపాన్ కొత్త రికార్డు క్రియేట్ చేసింది. ఆ దేశంలో వంద ఏళ్లు దాటిన వృద్ధుల సంఖ్య లక్ష దాటినట్లు ప్రభుత్వం వెల్లడించింది. వరుసగా 55వ సంవత్సరం ఆ దేశం కొత్త రికార్డును నమోదు చేసింది. సెప్టెంబర్‌లో శతాధిక వృద్ధుల సంఖ్య 99,763 మందికి చేరుకున్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి శుక్రవారం వెల్లడించారు. అయితే దీంట్లో 88 శాతం మంది మహిళలే ఉండడం గమనార్హం. అత్యధిక కాలం జీవిస్తున్న వారి సంఖ్య జపాన్‌లో అధికం. ఆ లిస్టులో జపాన్ టాప్‌లో ఉంటుంది. ప్రపంచంలోని అత్యంత వృద్ధ వ్యక్తి ఆ దేశంలో జీవిస్తున్నట్లు రికార్డులు ఉన్నాయి. చాలా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వల్ల జపాన్ ప్రజలు ఎక్కువ కాలం జీవిస్తున్నారు. కానీ అక్కడ జనన రేటు తక్కువగా ఉన్నది. జపాన్ నివేదికల ప్రకారం.. ఆదేశంలో జీవిస్తున్న అత్యంత వృద్ధ వ్యక్తి వయసు 114 ఏళ్లు. యమటోకరియామాకు చెందిన ఆ మహిళను షిగికో కగ్వాగా గుర్తించారు. నారా సిటీకి శివారు ప్రాంతంలో ఇది ఉన్నది. జపాన్ లెక్కల ప్రకారం అత్యంత వృద్ధ మగ వ్యక్తిని కియోటకా మిజునోగా గుర్తించారు. ఆయన వయసు 111 ఏళ్లు. ఇవాటా అతని స్వస్థలం. ఆరోగ్యశాఖ మంత్రి తకమారో పుఖోకా ఈ నేపథ్యంలో వృద్ధులకు కంగ్రాట్స్ చెప్పారు. 87,784 మంది మహిళలు, 11,979 మంది వృద్ధ పురుష జనాభా ఉన్నట్లు మంత్రి తెలిపారు.సమాజ అభివృద్ధికి సహకరించిన వారికి ధన్యవాదులు చెబతున్నట్లు వెల్లడించారు. జపాన్‌లో సెప్టెంబర్ 15వ తేదీన వృద్ధ దినోత్సవం జరుపుతున్నారు. ఈ సందర్భంగా ప్రధాని నుంచి ఆ వృద్ధులకు ఓ లేఖ, సిల్వర్ కప్ అందిస్తారు. ఈ ఏడాది 52,310 మంది పురస్కారానికి ఎంపికయ్యారు. 1963లో శతాధిక వృద్ధులను లెక్కింపు చేయడం మొదలుపెట్టారు. ఆ సమయంలో 153 మంది వందేళ్లు దాటిన వాళ్లు ఉన్నారు. 1981లో ఆ సంఖ్య వెయ్యి దాటింది.


1998 నాటికి ఆ సంఖ్య పది వేలకు చేరుకున్నది. జపాన్‌లో ఓబెసిటీ కేసులు తక్కువ. రెడ్ మీట్ తక్కువగా తింటారు. ఎక్కువగా చేపలు, కూరగాయలు తింటారు. జపాన్ మహిళల్లో ఓబెసిటీ కేసులు మరీ మరీ తక్కువ. దాని వల్లే అక్కడ మహిళల్లో జీవిత కాలం ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. మిగితా ప్రపంచ దేశాలన్నీ తమ డైయిట్‌లో షుగర్, ఉప్పుకు అధిక ప్రాధాన్యత ఇవ్వగా.. జపాన్ మాత్రం భిన్నంగా ముందుకెళ్లింది. ఉప్పును తగ్గించి తీసుకోవాలని జపాన్‌లో ప్రచారం చేశారు. కేవలం ఆహారం మాత్రమే కాదు.. జీవితంలో యాక్టివ్‌గా ఉండేందు..ఎక్కువగా వాకింగ్ చేస్తారు. ప్రజా రవాణా వ్యవస్థ మీద ఎక్కువగా ఆధారపడుతారు. రేడియో తైసో అనే ఓ గ్రూపు ఎక్సర్‌సై దేశం మొత్తం ఓ మూడు నిమిషాల పాటు ప్రసారం చేస్తారు. ఆ సమయంలో ప్రజలు ఈ గ్రూపు యాక్టివిటీలో పాల్గొంటారు.జపాన్ వృద్ధ జనాభా లెక్కల్లో కొంత అవకతవకలు ఉన్నట్లు కొందరు ఆరోపిస్తున్నారు. ఫ్యామిలీ రిజిస్ట్రీల ప్రకారం జపాన్‌లో 2010 నాటికే సుమారు రెండున్నర లక్షల మంది శతాధిక వృద్ధులు ఉంటారని అంచనా వేస్తున్నారు. కానీ వాళ్లు పెన్షన్ కోసం తప్పుడు లెక్కలు చూపి ఉంటారని కొందరు భావిస్తున్నారు.

## నడకతో క్యాన్సర్ దూరం!



రోజువారీ నడక, ఇంటి పనులు లాంటి తేలికపాటి కార్యకలాపాలు కూడా శరీరానికి మంచి వ్యాయామంగా పరిగణించవచ్చని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నిర్వహించిన అధ్యయనం వెల్లడించింది. ఈ సాధారణ పనులే క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తాయని అధ్యయనకారులు వెల్లడించారు. భారీ కసరత్తుల కన్నా రోజూ వేసే అడుగుల సంఖ్య, చురుకుగా ఉండటమే క్యాన్సర్ నివారణలో చాలా కీలకమని ఈ పరిశోధన స్పష్టం చేసింది. కఠినమైన వ్యాయామాలు చేయకపోయినా, రోజువారీ సాధారణ కదలికలు ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నది. ఆక్స్‌ఫర్డ్ సెంటర్ ఫర్ ఎర్లీ క్యాన్సర్ డిటెక్షన్ నిర్వహించిన ఈ అధ్యయనంలో రోజుకు 5,000 అడుగులు నడిచే వారితో పోలిస్తే 7,000 అడుగులు నడిచే వారిలో క్యాన్సర్ ప్రమాదం11% తగ్గిందని తేలింది. 9,000అడుగులు నడిచే వారిలో ఈ ప్రమాదం 16% వరకు తగ్గిందట. 'సాధారణ నడక, ఇంటి పనులు, తేలికపాటి వ్యాయామాలు లాంటివి చేస్తూ రోజూ చురుకుగా ఉండటమే ముఖ్యం' అని పరిశోధకులు పేర్కొన్నారు. కాబట్టి, రోజూ చురుకుగా ఉండండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోండి. నడకను దినచర్యలో భాగం చేసుకోండి!

## ఇలా కాపాడుకోండి



సాధారణంగానే మహిళల్లో పోషకాహర లోపం ఎక్కువగా కనిపిస్తుంది. అది ఎప్పుడూ వివిధరకాల సమస్యలకు కారణమవుతూనే ఉంటుంది. పోషకాల్లో ఒక్కో విటమిన్ ఒక్కో అవయవానికి మేలు చేస్తుంది. అందువల్ల అన్ని పోషకాలు మనిషికి అవసరమే. దాంట్లో విటమిన్–డి అనేది ఎముకల ఆరోగ్యానికి చాలా ముఖ్యం. విటమిన్–డి లోపిస్తే ఎముకలు బలహీనపడి 'ఆస్టియోమలాషియా' సమస్య వస్తుంది. అంతేకా దు, ఇది ఇలాగే కొనసాగితే దీర్ఘకాలంలో ఆస్టియోపొరోసిస్ సమస్యకు దారితీసి.. ఎముకలు గుల్లబారుతాయి. చిన్న గాయం కావడంతోనే విరిగిపోతుంటాయి. ఈ సమస్యలు పురుషుల కంటే మహిళల్లో ఎక్కువగా కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, విటమిన్–డి లోపం వల్ల మహిళల్లో తీవ్రమైన సమస్యలు వస్తాయట. నడి వయసు దాటిన మహిళల్లో మెనోపాజ్ తర్వాత ఈస్ట్రోజన్ హార్మోన్ తక్కువగా ఉంటుంది. ఫలితంగా ఎముకలు పటుత్వం కోల్పోతూ ఉంటాయి. ఇదే కాకుండా జీవనశైలిలో మార్పుల వల్ల కూడా మహిళల్లో విటమిన్–డి లోపిస్తుంది. ఫలితంగా అలసట, కండరాల బలహీనత, ఎముకల్లో నొప్పి (ముఖ్యంగా నడుము, కాళ్లు), డిప్రెషన్, రోగనిరోధక శక్తి తగ్గి తరచూ జలుబు, జ్వరం రావడం, జుట్టు రాలడం, గాయాలు త్వరగా తగ్గకపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. విటమిన్–డి లోపించకూడదు అంటే.. ప్రతిరోజూ ఉదయం కొంతసేపు శరీరానికి సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. రోజూ కాకపోయినా రెండు రోజులకు ఒకసారి 15–30 నిమిషాలు సూర్యోదయం వేళ ఎండలో కూర్చుంటే మంచిది. అలాగే తినే ఆహారంలో విటమిన్–డి ఉండే ఫ్యాటీ ఫిష్ (సాల్మన్), గుడ్డు పచ్చసొన, ఫోర్టిఫైడ్ పాలు, పప్పు ధాన్యాలు తీసుకోవాలి. యూవీ కిరణాలు పడేచోట సాగు చేసిన పుట్టగొడుగుల్లో కూడా విటమిన్–డి ఉంటుంది. వీటితో పాటు 50 ఏళ్లు దాటిన మహిళలు వైద్యులను సంప్రదించి విటమిన్ సప్లిమెంట్లు తీసుకోవాలి. వీటితో పాటు క్యాల్షియం పుష్కలంగా ఉండే ఆహారం తీసుకుంటూ, బరువులతో కూడిన వ్యాయామం చేయడం ద్వారా విటమిన్–డి లోపాన్ని ఎదుర్కోవచ్చు.

## ఓపెన్ స్కూల్లో ప్రవేశానికి గడుపు పొడిగింపు

**ధర్మానాయక్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కోఆర్డినేటర్**



మిర్యాలగూడ : తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఓపెన్ టెన్త్ మరియు ఓపెన్ ఇంటర్లలో ప్రవేశానికి గడువు పొడిగించినారు కావున అభ్యాసకులు సద్వినియోగం చేసుకో గలరు ఓపెన్ స్కూల్ ద్వారా ఉత్తీర్ణులైన వారు రెగ్యులర్ లో ఉత్తీర్ణులైన వారితో సమాన అవకాశాలు ఉంటాయి అవునా బడి మధ్యలో మానేసిన వారు, గృహిణులు, ఉద్యోగులు ప్రమోషన్ కొరకు ఎంతో గాను ఉపయోగపడుతుంది కావున అభ్యాసకులు సద్వినియోగం చేసుకోగలరని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడ కోఆర్డినేటర్ ధీరావత్ ధర్మానాయక్ అసిస్టెంట్ కోఆర్డినేటర్, కొర్ర కృష్ణ కాంత్ నాయక్ అన్నారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసి,ఫీజు చెల్లించి దరఖా స్తులను, సంబంధిత విద్యాపత్రాలను పాఠశాలలో అందించగలరు పూర్తి వివరాలకు 9949003937 కు సంప్రదించగలరు

# దంత చికిత్సలో 'పారదర్శక' పద్ధతి



అందమైన చిరునవ్వుకు క్లియర్ అలైన్‌నర్స్ అనే ఆధునిక విధానం అందుబాటులోకి వచ్చింది. దంతాల అమరికను సరిచేయడానికి ఉపయోగించే పారదర్శకమైన, కనిపించని చికిత్సే ఇది. వీటినే 'క్లియర్ బ్రేసెస్' లేదా 'ఇన్విజిబుల్ బ్రేసెస్' అని కూడా పిలుస్తుంటారు. ఇవి దంతాలపై అమర్చినా కూడా పెద్దగా కనిపించవు. తెలుగులో వీటిని 'పారదర్శక దంత అమరికలు' అని అంటుంటారు.

ఎత్తు, వంకర పళ్లను సరిచేయడానికి ఆర్థోడాంటిక్ క్లిప్ల ద్వారా సరిచేయడం మనందరికీ తెలిసిన విషయమే. అలా క్లిప్ ట్రీట్మెంట్ ద్వారా సమస్య తీవ్రతను బట్టి ఏడాది నుంచి రెండేళ్ల వరకూ ఈ వైద్య విధానం సాగుతుంది. ఆ క్లిప్పుకు అలవాటు పడాలి. వైద్యం పూర్తయ్యే వరకూ వాటిని జాగ్రత్తగా కాపాడుకోవాలి. కొన్ని ఆహార నియమాలు పాటించాలి. వాటిని ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలి. నోటిలో అమర్చిన క్లిప్పులు, వాటికి సంబంధించిన వైర్లు, రబ్బర్ బ్యాండ్లు వంటి అనేక పదార్థాల వల్ల ఈ చికిత్స కొంత చికాకు కలిగిస్తుంటుంది. మాట్లాడినా, నవ్వినా, నోటిలోని ఈ క్లిప్పులు బయటికి కనిపిస్తాయి. ఇత్యాది కారణాల వల్ల ఈ ట్రీట్మెంట్ చేయించుకోవటానికి కొంత మంది మొగ్గు చూపడం లేదు. అలాంటి వారికి ఈ క్లియర్ అలైన్‌నర్స్ పద్ధతి అందుబాటులో ఉంది.

క్లియర్ అలైన్‌నర్స్: క్లియర్ అలైన్‌నర్స్ అనేది అత్యంత సౌకర్యవంతమైన, నోట్లో క్లిప్పులు కనబడని ఒక నవీన దంత వైద్య విధానం. నోట్లో పూర్తిగా కలిసిపోయి బయటకు కనిపించవు. తయారు చేయడానికి ఆధునిక 3డి ఇంట్రా ఓరల్ స్కాన్ విధానాన్ని ఉపయోగిస్తారు. ఆలా స్కాన్ చేయగా పళ్ళ 3డి నమూనా తయారయిపోతుంది. ఎంపిక చేసుకున్న నమూనా ఆధారంగా పళ్ల వరుసను సరిచేసి అమర్చుతారు. ఈ అలైన్‌నర్స్‌ను రోగులు వారంతట వారే రోజూ తీసేయొచ్చు. మళ్లీ పెట్టుకోవచ్చు. అలా ఇవి వారానికి ఒకసారి మార్చుకోవాలి. అలా కొన్ని వారాలు వీటిని క్రమ పద్ధతిలో ధరించడం ద్వారా పళ్ళ వరస మెరుగుపడే అవకాశం ఉంటుంది. కొన్ని ముఖ్యమైన సందర్భాల్లో అవసరమైతే తాత్కాలికంగా కొన్ని గంటల పాటు వీటిని తీసివేసే వెసులుబాటు కూడా ఉంది.

సౌకర్యవంతంగా ట్రీట్మెంట్: పాత విధానంలో వైర్లు, క్లిప్పులు నోట్లో అమర్చడం వాళ్ళ నోరు మొత్తం నిండిపోయిన అనుభూతి కల్గుతుంది. వీటిని నెలకు ఒక సారి బిగించాలి. అలాగే వైర్లను కూడా మార్చాలి. అందుకోసం నెలకు ఒకసారి ఆర్థోడాంటిస్ట్‌ని వద్దకు వెళ్లాల్సి వస్తుంది. ఈ వైర్లు, క్లిప్ప, తరచూ బిగించడం వల్ల అవి నోట్లో గుచ్చుకుని తాత్కాలికంగా చిన్న అల్సర్లు తయారయ్యే ప్రమాదం ఉంది. తద్వారా నొప్పి, మంట వంటి సమస్యలతో తాత్కాలికంగా బాధ పడాల్సి వచ్చేది. క్లియర్ అలైన్‌నర్స్ విధానంతో దంత వైద్యం సౌకర్యవంతంగా మారిపోయింది. క్లిప్ప, వైర్లు లేకపోవడం వల్ల పెదాలు, బుగ్గల లోపలి భాగాల్లో వైర్లు గుచ్చుకోవడం తగ్గి, హాయిగా ఏ నొప్పి లేకుండా వైద్యం పూర్తయిపోతుంది. పళ్ళు కూడా చాలా సూక్ష్మంగా, అనుకున్న విధంగా ప్రణాళిక ప్రకారం కదిలి అందంగా తయారవుతాయి. నోట్లో కలిసి పోవడం వల్ల ఈ వైద్యం చేయించుకుంటున్నట్టు ఎవరికీ తెలియదు. యువతీయువకులు, వృత్తి రీత్యా నలుగురితో సంభాషణలు చేసేవారికి చాలా ఉపయోగం.

క్లిష్టమైన సమస్యలకు పరిష్కారం: క్లియర్ అలైన్‌నర్స్ విధానం ద్వారా అన్ని రకాల పళ్ళ ఎత్తు, వంకర, పళ్ళ మధ్యలో సందులు, పళ్ళు దవడ ఎముకలో ఉండిపోయి బయటకు (అనగా నోటిలోకి) రానివి, దవడ ఎత్తు వల్ల పళ్ళ ఎత్తు వంటి క్లిష్టమైన సమస్యలు కూడా సరిచేయగలిగేంత ఆధునిక పరిజ్ఞానం ఇప్పుడు అందుబాటులో ఉంది. అలైయినర్లతో అనుసంధానమయ్యే మినీ ఇంప్లాంట్లు కూడా ఇప్పుడు అందుబాటులోకి వచ్చేశాయి. చిన్న పిల్లలకు కూడా ఉపయోగించదగ్గ ఆధునిక పరిజ్ఞానం, ఇప్పుడు అంటుబాటులో ఉంది. ఆర్థోడాంటిక్ వైద్య ప్రక్రియలన్నీ ఇప్పుడు అలైన్‌నర్స్ విధానం ద్వారా చేయగలిగేటట్టు పరిజ్ఞానం రూపాంతరం చెందింది.

క్లియర్ అలైన్‌నర్స్ విధానం ద్వారా ఆధునిక పరిజ్ఞానంతో , పేషెంటుకు అత్యంత సుఖంగా, సౌకర్యంగా, ఉండటం వల్ల ఈ విప్లవాత్మకమైన పద్ధతి ఆర్థోడాంటిక్ దంత వైద్యాన్ని పూర్తిగా మార్చివేసింది. ఇంతకు మునుపు పళ్ళు ఎత్తుగా ఉండి, వాటిని క్లిప్ ట్రీట్మెంట్ ద్వారా సరిచేయుంచుకోవడానికి సంకోచించే వారికి క్లియర్ అలైన్‌నర్స్ విధానం ద్వారా సరిచేయించుకోవచ్చు.



# ఫ్లోర్ క్లీనర్స్‌తో జాగ్రత్త



వర్షాకాలం వచ్చిందంటే చాలు.. కొంతమంది శుభ్రత పేరుతో పదే పదే హ్యాండ్‌వాష్ లిక్విడ్‌తో చేతులు కడుక్కుంటూ ఉంటారు. ఇంట్లో దుర్వాసనను పోగొట్టేందుకు ఎయిర్ ఫ్రెషనర్‌లు వాడుతూ ఉంటారు. అంతేకాదు, ఫ్లోర్ కీనర్స్‌తో ఇల్లు తెగ శుభ్రం చేస్తుంటారు. ఇలా శుభ్రత పేరుతో వాడే క్లీనర్స్ ఇంటినీ, ఒంటినీ కాలుష్య కాసారంగా మారుస్తాయంటున్నారు నిపుణులు. ఈ క్లీనర్స్ తరచుగా వాడటం వల్ల ముఖ్యంగా మహిళలు, పిల్లల్లో దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

ఘాటైన వాసనతో కూడిన రసాయనాలతో తయారు చేసే క్లీనర్స్ వాడకం వల్ల ఇంట్లో ఎక్కువ సమయం గడిపే మహిళలే ఎక్కువ అనారోగ్యం పాలవుతున్నారని తాజా పరిశోధనలో తేలింది. వీరిలో ముఖ్యంగా గుండె, గర్భధారణ సమస్యలు, శ్వాసకోశ ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెల్లడైంది. అంతేకాదు ఈ క్లీనర్స్ వాడకం వల్ల కొన్ని రకాల క్యాన్సర్ల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు పరిశోధకులు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సర్వే ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఏటా 40 లక్షల మంది మహిళలు, చిన్నారులు ఇండోర్ కాలుష్యం బారిన పడుతున్నారు.

ఫ్లోర్ క్లీనర్లు, గ్యాస్ స్టవ్, ఫర్నిచర్, షాంపూలు, క్రీములు, డ్రయ్యర్లు, ఏసీ, ఫ్రిజ్, పెయింట్లు, దుప్పట్లు, కార్పెట్లు, కర్టెన్లు, పెంపుడు జంతువులు, వంటగదిలో వెలువడే వాయువులు, వాడుకునే ఉపకరణాలు, తేమ, ఆఖరికి కొన్ని రకాల మొక్కలు అన్నీ కాలుష్యాన్ని విడుదల చేసేవే! వీటి వల్ల వాయు కాలుష్య కారకాలైన టోలీన్, జైలీన్, బెంజీన్ లాంటివి ఆరుబయట కన్నా ఇంట్లోనే రెండు నుంచి ఐదు రెట్లు ఎక్కువగా విడుదల అవుతున్నాయని పలు పరిశోధనల్లో తేలింది. అమెరికాకు చెందిన ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్ ఏజెన్సీతో పాటు 'హైదరాబాద్ ఎమిషన్స్','ఐఐటీ రూర్కీ', మహారాష్ట్రలోని 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటీరియాలజీ'లు చేసిన సంయుక్త అధ్యయనంలోనూ ఇదే స్పష్టమైంది.

సహజ పరిమళాలు..: దుమ్ము వస్తుందనో, భద్రత కోసమనో, ఎండ పడుతుందనో కొందరు ఎప్పుడూ ఇంటి తలుపులు, కిటికీలూ మూసే ఉంచుతుంటారు. దాంతో గోడలూ, బాత్‌రూముల్లో తేమ చేరి హానికారక సూక్ష్మజీవులకు ఆవాసాలుగా మారతాయి. వీటివల్ల అలర్జీ సమస్యలు వస్తాయి. చెడు వాసనను తరిమికొట్టడానికి కృత్రిమ పరిమళ ద్రవ్యాలు కాకుండా సహజంగా పూలు, నూనెలతో సుగంధాలు వెదజల్లేలా చేయాలని సూచిస్తున్నారు.

గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా తలుపులు, కిటికీలు తెరిచి ఉంచాలి. చల్లదనం కోసం ఏసీలు వాడకుండా సహజంగా ఇంటిని చల్లబరిచే మొక్కలు, షేడ్ నెట్‌లు ఉపయోగించాలి. ఇంట్లోనే సహజంగా గాలిని శుద్ధి చేసేందుకు నాసా ధ్రువీకరించిన ఇంగ్లిష్ ఐవీ, మనీప్లాంట్, ఫిలడెండ్రాన్, ఆంథూరియం, పీస్ లిల్లీ వంటి వాటిని పెంచుకోవడం మంచిది.

ఇంట్లోనే క్లీనర్ తయారీ..: ఇంటి శుభ్రత కోసం వాడే బాత్రూమ్ క్లీనర్లు, డిటర్జెంట్లు అన్నింట్లోనూ రసాయనాలు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి దీర్ఘకాలంలో మూత్రపిండాలు, కాలేయం, నాడీ వ్యవస్థలపైనా ప్రభావాన్ని చూపుతాయి. వీటికి బదులుగా మరిగించి వడకట్టిన కుంకుడుకాయ రసంలో కాస్త వెనిగర్, బేకింగ్ సోడా కలిపి డిష్ వాషర్‌గా వాడుకోవచ్చు. ఈ మిశ్రమానికి లెమన్, లావెండర్ లాంటి ఎసెన్షియల్ ఆయిల్స్ రెండు చుక్కలు, కాస్త రాళ్ల ఉప్పుని చేర్చి ఫ్లోర్ క్లీనర్, డిటర్జెంట్‌గా ఉపయోగించవచ్చు. ఇంటిలో తిరిగే చీమలు, బొద్దింకలు, చిన్న చిన్న పురుగులు సహజంగానే కాలుష్య వాహకాలు. ఇక దోమల వల్ల రకరకాల ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఈ కీటకాలను అరికట్టడానికి వాడే రెపల్లెంట్‌లూ శ్వాసకోశ సమస్యలకు దారితీస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బొద్దింకల్ని అరికట్టేందుకు బయోక్లీనర్‌గా పనిచేసే వెనిగర్‌ని వాడటం మంచిదని సూచిస్తున్నారు. దోమలను అరికట్టడానికి నీటిలో సిట్రనెల్లా, యూకలిప్టస్, లెమన్ గ్రాస్ ఆయిల్స్ కలిపి కిటికీల దగ్గర, ఇల్లంతా స్ప్రే చేయడం వల్ల ఫలితం ఉంటుంది. ఇంట్లో నీరు, ఆహార వ్యర్థ పదార్థాలు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

## కట్టమైసమ్మకి లక్ష రూపాయల వ్యయంతో ఆలయం

రాజన్న సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో గ్రామదేవత కట్టమైసమ్మకి లక్ష రూపాయల వ్యయంతో ఆలయంతో పాటు మెట్లు నిర్మించి మిగతా యువతకి ఆదర్శంగా నిలిచిన కట్ట మైసమ్మ యూత్ సభ్యులు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ..పతి యూత్ సభ్యులు ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ గ్రామంలో మంచి మంచి కార్యక్రమాలు చేస్తూ అభివృద్ధిలో జిల్లెల్ల గ్రామంలో ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల పాక్స్ చైర్మన్ కోడూరి భాస్కర్ గౌడ్, రాజన్న సిరిసిల్ల జిల్లా సర్పంచుల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు జిల్లెల్ల మాజీ సర్పంచి మాట్ల మధు, మాజీ సింగిల్ విండో చెర్మెన్ పబ్బతి విజయందర్ రెడ్డి, డైరెక్టర్ లు కందుకూరి గణేష్ గౌడ్, అబ్బడి అనిల్ రెడ్డి, కులసంఘ పెద్దలు కపరవేని మల్లయ్య కందుకూరి పర్శరం గౌడ్, చీకటి కనకయ్య, కాంగ్రెస్ నాయకులు మనోజ్ గౌడ్ కట్ట మైసమ్మ యూత్ అధ్యక్షుడు ప్రవీణ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## రోజుల పాపకు ఫ్రాక్చరా?

మా చెల్లికి రెండు వారాల క్రితం పాప పుట్టింది. పుట్టుకతోనే బిడ్డకు ఫ్రాక్చర్ ఉందని చెప్పారు. నొప్పి తగ్గడానికి డ్రాప్స్ రాసిస్తామన్నారు. అదే అతుక్కుపోతుందన్నారు. ఫ్రాక్చర్ గురించి కంగారు పడొద్దన్నారు. ఇలా పుట్టగానే పిల్లలకు ఫ్రాక్చర్స్ అవుతాయా? నమ్మశక్యంగా లేదు. ఏం చేయాలో చెప్పగలరు? మీ చెల్లి కూతురుకి పుట్టుకతోనే ఎముక విరిగి ఉందన్నారు. అలా జరుగుతుందా అని మీ సందేహం. కొంతమంది శిశువుల్లో ఈ సమస్య ఉత్పన్నం అవుతుంది. ప్రసవ సమయంలో ఏదైనా సమస్య ఉన్నట్టయితే ఇలాంటి పరిస్థితి ఏర్పడవచ్చు. కాన్పు చేసేటప్పుడు కాలర్ బోన్ విరగడం, చేయి (హ్యూమసర్) ఎముక విరగడం జరగవచ్చు. ఇలాంటి ఫ్రాక్చర్‌లు వాటంతట అవే తగ్గుతాయి. నొప్పికి ఉపశమనం కలిగించే మందులు వాడితే సరిపోతుంది. చిన్నపిల్లల ఎముకలు తేలికగా అతుక్కుంటాయి. కానీ, కొన్ని జన్యుపరమైన సమస్యలు ఉంటే మాత్రం సరైన చికిత్స అవసరం. జన్యుపరమైన ఇబ్బంది ఉన్నవాళ్లలో ఎముకలు అనేకచోట్ల విరుగుతాయి. ప్రీమెచ్యూర్ శిశువుల్లో ఫాస్పేట్ లవణం లోపం ఉంటే ఎముకలు బలపడవు. అలాంటప్పుడు ఫ్రాక్చర్స్ అవుతాయి. మీ



చెల్లి బిడ్డకు సమస్య తీవ్రంగా లేదు. అనేక చోట్ల పగుళ్లు వచ్చినట్లుగా చెప్పలేదు. కాబట్టి బహుశా ఆ పాపాయిది చిన్న సమస్యే! అది ప్రసవం సందర్భంలో ఇబ్బందుల వల్ల విరిగి ఉండొచ్చు. పిల్లల ఎముకల (ఆర్థోపెడిక్ పీడియాట్రీషియన్) వైద్యుడితో సరైన పరీక్ష చేయిస్తే కచ్చితమైన నిర్ధారణకు రావొచ్చు. కంగారు పడేంత సమస్య అయితే కాదు. మందులతో పరిష్కారం అవుతుంది.

# గాజాపై మానవాళి మహా స్పందన



గాజా ఒక మహోద్రిక్త ఘట్టంలో వుంది. చరిత్రతో ముప్పుతిప్పలు పడుతున్నా గొప్ప మార్పును సాధించేందుకు కావలసిన చైతన్యం నింపుకున్న పాలస్తీనా ప్రజలను తేరిపార చూసే సమయమిది. అంతంటూ లేని జాతి విద్వేష మారణహోమం, వినాశనకాండ సాగించే ఒక కృత్రిమ వలస రాజ్యాన్ని విధ్వంసం చేసే సత్తా వారికి వుందని తెలియజెప్పే తరుణం. వెనిస్ చిత్రోత్సవంలో 'వాయిస్ ఆఫ్ హింద్ రజాబ్' చిత్రానికి 23 నిముషాల పాటు సభికులందరూ లేచి నిలబడి కరతాళ ధ్వనులు చేసినసందర్భం కన్నాఇందుకు మరో గొప్ప నిదర్శనం వుండదు. ఇది మున్నెన్నడూ ఎరగని ఒక అపూరూప తరుణం.

ట్యునీషియా దర్శకురాలు కౌతర్ బెన్ హనియా చేసిన ఈ పున:సృజన హింద్ రజాబ్ అనే ఆరేళ్ల పాప కథను కళ్ల ముందుంచుతుంది. 2024 జనవరిలో గాజా నగరంలో ఇజ్రాయిల్ సైనిక మూకలు కారు పేల్చివేసిన దారుణ ఘటనలో తను ప్రాణాలు కోల్పోయింది. ఆమె సోదరులు, బాబాయి, పిన్నితో పాటు కాపాడేందుకు వచ్చిన ఇద్దరు వైద్య సిబ్బంది కూడా బలయ్యారు. రెడ్ క్రెసెంట్ సొసైటీ రికార్డుల ఆధారంగా ఈ డాక్యుమెంటరీ రూపకం తయారైంది. కుటుంబ సభ్యుల మృతదేహాల పక్కనే గాయాలతో పడివున్న

రజాబ్ హింద్‌ను కాపాడేందుకు ఆ సొసైటీ గంటల తరబడి ప్రయత్నించింది. 2024 జనవరి 29 నాటి రికార్డింగులో ఆమె రోదన, ఆర్తనాదాలు వినిపిస్తున్నాయి. ఒకవైపున తుపాకులు మోగిపోతుంటే ఆ పాప "దయచేసి ఎవరైనా నా దగ్గరకు వచ్చి కాపాడండి. దయచేసి రండి. నాకు చాలా భయమేస్తుంది" అని ఆర్తనాదాలు చేయడం కలచివేస్తుంది. సహాయపడటం కోసం ఒక అంబులెన్సు వస్తుంటే ఆపకుండా కాల్పులు సాగిస్తున్న ఇజ్రాయిల్ ట్యాంకులు దాన్నీ చాలా దగ్గర నుంచే ధ్వంసం చేస్తాయి. హింద్ కుటుంబం ప్రయాణిస్తున్న కారును 300 తూటాలు తూట్లు ఛిద్రం చేశాయి. అంబులెన్సును బాగు చేయడానికి రెండు గంటలు కష్టపడాల్సి వచ్చింది.

వారందరి స్వరమిది: ఈ చిత్రంలో నటించిన సాజా కిలానీ పాత్రికేయులతో మాట్లాడారు. "సామూహిక హత్యాకాండ, ఆకలిమంటలు, అమానవీయత, విధ్వంసం, దురాక్రమణ ఇక చాలు." అంటూ ఇంకా ఇలా చెప్పారు%ౌ%"ఈ చిత్రం ఒక అభిప్రాయమో లేక ఊహాకల్పనో కాదు. ఇది సత్యాన్ని కళ్లకు కట్టే సాధనం. హింద్ కథ మొత్తం ఒక జనావళి బాధను చెబుతుంది. గత రెండేళ్లలోనే గాజాలో చంపబడిన వేలాది మంది పిల్లల గొంతు వినిపించే ఒక కథ. జీవించే హక్కు, కలలు కనే హక్కు, గౌరవంతో మనుగడ సాగించే హక్కు కలిగివున్న ప్రతి చిన్నారి, బాలికా, బాలకుల గొంతుక అది. అయితే ఇవన్నీ మనం కళ్ళప్పగించి చూస్తుండగానే కాలరాచి వేయబడుతున్నాయి". ఈ చిత్ర నిర్మాణంలో హాలీవుడ్ ప్రముఖులు భాగస్వాములు కావడం గమనించదగింది. ప్రజాభిప్రాయంలో గొప్ప మార్పు ఉప్పొంగి వస్తున్నదని దీనిపై సమీక్షలు చెబుతున్నాయి. "నిర్లక్ష్యం, నిర్దయాత్మకం%ౌ%ప్రజ్వలింపచేసే ప్రతిభ.. నిస్సందేహంగా వెనిస్‌ను రగిలించిన చిత్రం ఏదంటే ఇదే.." అని గార్డియన్ పత్రిక పేర్కొంది. "ఒక మానవీయ అద్భుతం. చిత్రోత్సవంలో అత్యున్నత గౌరవానికి అర్థమిదే" అని 'వోగ్' వ్యాఖ్యానించింది. ఈ చిత్రానికి రజత సింహం అవార్డు రావడం ఈ మొత్తం గాథలో చిన్న భాగమే.

ఇలా జరగాలని ఎంతగానో ఎదురు చూస్తున్న సందర్భమే ఇది. గాజా విషయంలో వాతావరణ మార్పుకు మరో సంకేతం 'సముద్ ఫ్లోటిల్లా'. దిగ్బంధం ఎత్తివేయించే అతి పెద్ద ప్రయత్నం. గాజా సముద్ర మార్గ దిగ్బంధాన్ని సవాలు చేసిన నాలుగో పెద్ద ప్రయత్నం. 44 దేశాలకు చెందిన కార్యకర్తలతో 55 పడవలు ఆహారం, నీళ్లు, మందులు, తీసుకుని బయలుదేరాయి. బార్సిలోనా, ట్యునిస్, సిరియాల నుంచి బయలుదేరిన ఈ నావలు సెప్టెంబరు మధ్యకల్లా గమ్యం చేరవచ్చు. అంతకంతకూ పెరుగుతున్న సౌహార్ద్రత ఈ రూపంలో వ్యక్తమవుతున్నది. ఫ్లోటిల్లాను గనక అడ్డుకుంటే తాము సముద్ర రవాణా కార్యకలాపాలనే ఆపేస్తామని రేవు కార్మిక సంఘాలు హెచ్చరిక జారీ చేయడం చాలా ప్రముఖమైన పరిణామం.

కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో ఈ సంఘీభావ స్ఫూర్తికి ప్రతీకగా మాట్లాడాడు.: 'పాలస్తీనా చచ్చిపోతే దాంతో పాటే మానవాళి చచ్చిపోయినట్టే, మీరు మొదలు పెట్టింది కేవలం సముద్ర యానమే కాదు. ఇదో నైతిక యుద్ధారావం. సముద్రపు గాలులు మీ పడవలను చరిత్ర పవనాలతో పాటు తీసుకెళ్లుగాక. సాగరం రెండు చేతులు చాచి మిమ్మల్ని ఆహ్వానించుగాక. ప్రపంచం మీ సం దేశాన్ని ఆలకించుగాక. మీరు గాజా జలాలను చేరే సమయానికి మీతో పాటు కోట్లాది గొంతులు కలసి వినిపిస్తాయి. శాంతి అనేది కేవలం ఊహ కాదని, బాధ్యతగా సాధించవలసిందనీ గుర్తు చేస్తాయి".

ఎంత వినాశం తర్వాత: ఇంతటి తపన, సంఘీభావం హఠాత్తుగా పుట్టుకు రాలేదు. ఇప్పటికి అక్కడ 63,000 మంది బలయ్యారు. 332 మంది ఆహారం లేక అసువులు బాశారు. వారిలో 124 మంది కసిగందులు. 240 మందికి పైగా జర్నలిస్టులు చంపివేయబడ్డారు. జన నష్టం చాలా విపరీతంగా వుందని ప్రకటించడానికి తమరికి మరెంత మంది బలి కావాలి? ఇలాంటిది ఎప్పుడూ జరగొద్దని చెప్పడం ఎప్పటికి మొదలెడతారు? యూదు జాత్యహంకార రాజ్యం యుద్ధ మారణకాండ ప్రారంభించి రెండేళ్లయింది. భూగోళం చిత్రపటం నుంచి పాలస్తీనాను లేకుండా చేయాలనేదే దాని పన్నాగం. నాటి నుంచి కూడా ఆ మారణహో మం ఇళ్లలో ప్రసారమవుతుంటే చూసి ప్రపంచ వ్యాపితంగా లక్షలాది మంది వీధుల్లోకి వచ్చి నినదిస్తున్నారు. మానవతా సాయం కూడా అందకుండా అడ్డుకుంటున్న ఇజ్రాయిల్ విధానం ఆస్పత్రులపై బాంబుల వర్షం, తిండి కోసం క్యూలో నిలబడ్డ పౌరులను కూడా కాల్చి చంపడం వంటివి వారిని మరింత కల్లోల పరుస్తోంది.

ఈ పరిణామాలకు తోడు వలసదార్లతో కూడిన వలసవాద ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంతర్జాతీయ ఉద్యమం విస్తరించడం, ఒకప్పుడు ఇజ్రాయిల్‌తో నిలబడిన దేశాల పాలకుల స్పందనలో కూడా మార్పు తెస్తున్నది. కనుచూపు మేరలో ఎలాంటి జవాబుదారీ తనం లేని నెతన్యాహూ ప్రభుత్వం అంతకంతకూ దౌత్యపరంగా ఏకాకి అయి పోతున్నది. దానికంటూ విశ్వసనీయత ఏమన్నా మిగిలి వుంటే అదీ పోగొట్టుకుంటున్నది. యూరప్‌లోనే గాక అమెరికాలో కూడా పాలస్తీనా గాజా అన్నవి ప్రధాన సమస్యలుగా ముందుకొచ్చి నిలబడుతున్నాయి.

కీలకమైన సెప్టెంబరు: అందుకే సెప్టెంబరు నెల చాలా కీలకమైన మలుపుగా మారింది.ఐక్యరాజ్యసమితి నిబంధనల ప్రకారం ఒక శాశ్వత సభ్య దేశం వీటోతో భద్రతా మండలికి అడ్డుకట్ట వేస్తే ఐక్యరాజ్యసమితి సాధారణ సమితి (యుఎన్‌జిఎ) చర్య తీసుకోవచ్చు. శాంతి యంత్రాంగం నిబంధన ప్రకారం యుఎన్‌జిఎ పాలస్తీనాకు ఒక శాంతి బలగాన్ని తరలించవచ్చు. ఆ విధంగా పౌరుల రక్షణ కోసం మానవతా సహాయం చేయొచ్చు. యుద్ధ నేరాల సాక్ష్యాలను భద్రపరచి ప్రజలు కోలుకోవడానికి పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టవచ్చు. ఐక్యరాజ్యసమితి సాధారణ సమితిలో అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిజె) గత ఏడాది ఇజ్రాయిల్‌కు జారీ చేసిన ఉత్తర్వులు, నిర్ధారణలు, వాటిని అమలు చేయకపోతే తీసుకు ఒటానన్న చర్యల గడువు ముగియబోతుంది. ఈ విషయంలో చేయాల్సిన దానికి ఇది చాలా కీలక సమయం అవుతుంది. నిజానికి ఎప్పుడో జోక్యం చేసుకోవలసిన విషయం. ఇందుకు సంబంధించి తాను పాలస్తీనాను గుర్తిస్తానని ఐరాస సర్వ సభ్య సమావేశంలో బెల్జియం ప్రకటించింది. ఫ్రాన్స్, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా కూడా అదే చెప్పాయి. పశ్చిమ తీరంలోని అక్రమ వలసలలో తయారై వచ్చే అన్ని సరుకుల నిషేధంతో సహా 12 ఆంక్షలు విధిస్తానని కూడా బెల్జియం ఆలోచిస్తున్నది. ఇజ్రాయిల్ కంపెనీలతో ముడిపడిన సరుకుల సేకరణపై సమీక్ష జరుపుతానని అంటోంది. మారణహోమాలు, మానవ జాతిపై నేరాలు, ఇజ్రాయిల్ యుద్ధ నేరాలను అడ్డుకునేందుకు జెనీవా సదస్సు తీర్మానం పాటించాల్సి వుంటుంది. ఇతర అంతర్జాతీయ చట్టాల ప్రకారం దేశాలు వ్యవహరించడం కూడా జరగాలి.

పాలస్తీనా ప్రభుత్వం అలాంటి జోక్యం కోసం విజ్ఞప్తి చేసింది. పాలస్తీనా పౌర సమాజం పదేపదే కోరింది. 1968 నుంచి ఇజ్రాయిల్ పాలస్తీనా భూభాగాలు ఆక్రమించడం, అక్కడ ఆవాసాలు ఏర్పాటు చేయడం అక్రమమని ఐసిజె ఎప్పుడో ప్రకటించింది. గాజాలో మారణహోమాలు జరిగే ముప్పు చాలా వుందని హెచ్చరించింది. ఈ రూలింగ్‌లన్నీ కలిపి చూస్తే అక్కడ అంతర్జాతీయ జోక్యం న్యాయమే కాదు అత్యవసరమని కూడా తెలుస్తుంది.

మోడీ సర్కారు నిర్వాకం: ఈ ఏడాది ఐరాస సమావేశాలకున్న అసాధారణ ప్రాధాన్యత రీత్యా చూస్తే ట్రంప్ ప్రభుత్వం పాలస్తీనా ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొనడానికి అనుమతి నిరాకరించడం దారుణం. నిస్పృహతో కూడిందిగా కనిపిస్తుంది. మరీ ముఖ్యంగా ఇటీవలే జరిగిన బ్రిక్స్, ఎస్.సి.వో శిఖరాగ్ర సమావేశాల నేపథ్యంలో అమెరికా సామ్రాజ్యం అంతకంతకూ ప్రాభవం కోల్పోతున్నది. ఈ సమయంలో ఇలాంటి ఎత్తుగడలు ఇజ్రాయిల్, అమెరికాల విశ్వసనీయతను మరింతగా దెబ్బతీస్తాయి. ప్రజాస్వామ్య యోధులమంటూ తమకు తామే తగిలించుకున్న పాత్ర ప్రపంచానికే పరిహాసప్రాయంగా మారిపోతుంది. ఈలోగా పచ్చి మితవాద ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ ఇండియా వచ్చారు. ఆయన చేసిన దారుణ వ్యాఖ్యల కారణంగా అనేక పాశ్చాత్య దేశాలు, ఇ.యు కూడా ఆంక్షలు విధించి తీవ్ర ఖండనలు చేశాయి. ఆయన ఒక ద్వైపాక్షిక ఒప్పందంపై సంతకాలు చేయడానికి ఇండియా వచ్చారు. పశ్చిమ తీరంలో వివాదాస్పద ఇ1 ఆవాసాలను స్మోట్రిచ్ ఇటీవలే పూనరుద్ధరించారు. దీనివల్ల పాలస్తీనా దేశం ఏర్పాటు అవకాశం శాశ్వతంగా లేకుండా పోతుందని విమర్శకులు చేస్తున్న హెచ్చరిక. పశ్చిమ తీరంలో 82 శాతం ఆక్రమణతో ఆయన ఇటీవలేఒక పటం విడుదల చేశాడు.పాలస్తీనియన్లకు ఏవో కొన్ని కేంద్రాలు మాత్రమే వుంటాయి. బందీల విడుదల కోసం గాజా జనాల కడుపు మాడిస్తే తప్పేంటని సమర్థించేందుకు ఆయన తెగబ డ్డాడు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు దిగ్భ్రాంతికరమని ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్, ఇ.యు ఖండించాయి. పాలస్తీనియన్లపై తియాంజిన్ తీర్మానానికి ఆమోదం చెప్పిన ఇండియా ఈ విధంగా స్మోట్రిక్‌కు స్వాగతం పలకడం ప్రపంచ ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగావుంది. ఇజ్రాయిల్‌తో సైనిక భద్రతా సంబంధాలు తెగతెంపులు చేసుకోవాలని భారత ప్రజలు ముక్త కంఠంతో చాటిచెప్పాలి. మారణహోమానికి బలవుతున్న పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెల్పడానికి ద్విగుణీకృత శక్తితో ముందుకు రావాలి. మరెప్పుడూ ఇలా జరగవద్దంటే వద్దని ఢంకా మోగించాలి.

# మాట్లాడి.. ధైర్యాన్నివ్వండి !



**చదువులో ఒత్తిడి, తల్లిదండ్రులు మనల్ని అర్థం చేసుకోవడం లేదని బాధ, ఉద్యోగం రాలేదని నిరాశ, వ్యవసాయం, వ్యాపారాల్లో నష్టం, అప్పులు తీరలేదని.. పిల్లలు చూడటంలేదని వృద్ధులు%ౌ%ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కో వయస్సులో.. ఒక్కొక్కరికి ఒక్కో సమస్య. మనసుని చుట్టుముట్టి, బలహీనపరుస్తాయి. మనిషిని మానసికంగా కుంగదీస్తాయి. ఆత్మహత్యకు ప్రేరిపిస్తాయి. ఆత్మవిశ్వాసం కోల్పోయినప్పుడే ఆత్మహత్య చేసుకోవాలనిపిస్తుంది. అయినా ఏది ఏమైనా జీవితం ఎవరికీ పూలబాట కాదు. భూమ్మీద ఉన్న ప్రతిఒక్కరికీ ఏదో ఒక కష్టం ఉంటుంది. సమస్యలు వస్తాయి. ప్రతిదానికీ ఆత్మహత్య పరిష్కారం కాదు. వాటన్నింటినీ అధిగమించి ముందుకెళ్లడమే జీవితం. సెప్టెంబర్ 10 "ఆత్మహత్య నివారణ దినం" సందర్భంగా ఈ ప్రత్యేక కథనం.**

"అమ్మ, నాన్నా, తమ్ముడూ! నన్ను క్షమించండి. పదేళ్లుగా మిమ్మల్ని చాలా కష్టపెట్టా. ఎంత కష్టపడి చదువుదామన్నా చదవలేకపోతున్నా. రకరకాల ఆలోచనలు, బతకాలంటే భయమేస్తోందమ్మా..! నన్ను క్షమించండి." అంటూ తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలానికి చెందిన ఓ వైద్య విద్యార్థి లెటర్ రాసి, ఆత్మహత్య చేసుకున్న ఘటన అందరినీ కంటనీరు పెట్టించింది.

'ఆత్మహత్య' అనేది ఒక ప్రధాన ప్రజారోగ్య సమస్య. దీనివల్ల ఏటా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 10 లక్షల మంది మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) అభిప్రాయపడింది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఏడు లక్షలకు పైగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఒక అంచనా. ఇందులో ఇది 15 నుంచి 29 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. చిన్న వయస్సువారే బలవనర్మణానికి పాల్పడటం అనేది అందరినీ కలిచివేస్తున్న విషయం. విద్యార్థిదశ నుంచే పిల్లల్లో తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని నివేదికలు చూస్తే అర్థమవుతుంది. పోస్ట్-ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్, భావోద్వేగ ఒత్తిడి వంటి అనేక మానసిక ఆరోగ్య సమస్యలు ఆత్మహత్య ప్రమాదాన్ని పెంచుతాయి.అందుకే విద్యా సంస్థలు పిల్లలకు జీవితం పట్ల ఆసక్తి కలిగించేలా, మానసిక నిపుణుల చేత కౌన్సెలింగ్ ఇప్పించాలి. అప్పుడే కొత్త ప్రపంచంలోకి అడుగుపెడుతున్న వారికి లక్ష్యసాధన వైపుగా దృష్టి మళ్లించేలా చేయాలి. ఆత్మహత్య ఆలోచనలుఉన్న పిల్లల ప్రవర్తనను గమనించి,వారితో మాట్లాడాలి. ఆ ఆలోచన నుంచిబయటపడేలా చేయాలి.ఈ సంవత్సరంథీమ్‌కూడా అదే.

తీవ్ర ఒత్తిడి: తండ్రికేమో కొడుకుని ఇంజినీరుగా చూసుకోవాలని ఆశ. ఆ అబ్బాయికేమో డాక్టర్ కావాలని కోరిక. తండ్రికి ఎదురు చెప్పలేకా, తనకిష్టంలేని చదువు చదవలేకా చావే పరిష్కారం అనుకున్నాడు పదహారేళ్ల కుర్రాడు.. క్లాసులో టీచర్ ఓ పిల్లవాడిని తక్కువ మార్కులు వచ్చాయని పిల్లలందరి ముందూఅవమానించడం.ఫీజుకట్టలేదని యాజ మాన్యం తిట్టడం.. ఇవన్నీ పిల్లల్ని మానసికంగా కుంగిపోయేలా చేస్తాయి. మద్యానికి, డిగ్స్‌కి అలవాటు అయ్యి..ఆత్మహత్యల వరకూ వెళతారు. లాన్సెట్ పత్రిక కొన్నేళ్లుగా తన నివేదికల్లో పేర్కొంటున్న మాట.. 'ప్రపంచంలో ఆత్మహత్యలు ఎక్కువగా పెరుగుతున్న దేశం భారత్' అని. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లెక్కల ప్రకారం, 15- 34 సంవత్సరాల మధ్య వయసువారి మరణాలకు రోడ్డు ప్రమాదాల తర్వాత ప్రధానకారణం ఆత్మహత్యలేనట. పైగా అధికారికంగా నమోదవుతున్న సంఖ్యకన్నా 30 శాతానికి పైగా వాస్తవ ఘటనలుంటాయని లాన్సెట్ పేర్కొంటోంది.

ఒక్క ఏడాదిలోనే..: ఎన్సీఆర్‌బీ లెక్కల ప్రకారం భారత్‌లో ఒక్క ఏడాదిలోనే 26 వేల మంది అమ్మానాన్నలు అల్లారుముద్దుగా పెంచుకున్న బిడ్డల్ని కోల్పోయారు. తోబుట్టువుల్నీ, స్నేహితుల్నీ కోల్పోయి, గుండెల్లో ఆ బాధను మోస్తూ కొందరు జీవితాలు వెళ్లదీస్తున్నారు.

ఆత్మహత్య ఘటన వల్ల ఆ వ్యక్తి కుటుంబం మాత్రమే ప్రభావితమవుతుందని ఇన్నాళ్లూ నమ్మేవారు. కానీ యూనివర్సిటీ ఆఫ్ కెంటకీ పరిశోధకులు సుదీర్ఘకాలం కొన్ని వేలమందిని పరీక్షించి తేల్చిందేమిటంటే- ఒక్క ఆత్మహత్య సంఘటన కనీసం 135

మందిపై ప్రభావం చూపుతుందని, చాలాకాలం పాటు వారి మనసులో మెదులుతూ ఆవేదన కలిగిస్తుందనీ, వారు తీసుకునే నిర్ణయాలపై ఎంతోకొంత ప్రభావం చూపుతుందనీ, అటువంటి బాధను ఏదో ఓ మూల మోయని మనిషంటూ ఉండరని చెబుతున్నారు.

మరి, ఇంత తీవ్రమైన సంఘటనల గురించి అంతే సీరియస్‌గా ప్రభుత్వం పట్టించుకోవాలి. ఆత్మహత్యలు నివారణ చేయాలంటే మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడమే. ప్రభుత్వం వెంటనే అటువంటి చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని ఈ లెక్కలు నొక్కి మరీ చెబుతున్నాయి.

నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందులు..: చదువు పూర్తిచేసుకున్న యువత ఉద్యోగ ప్రయత్నాల్లో నిరుత్సాహం కనిపిస్తోంది. సరైన ఉద్యోగం లేక, ఖాళీగా ఉండలేక మానసిక వేదన అనుభవిస్తున్నవారు ఎంతోమంది. దాదాపు మూడోవంతు ఆత్మహత్యలు 18-45 ఏళ్లలోపు వారేనని నివేదికలు చెబుతున్నాయి. ప్రేమలో విఫలమవడం,

వ్యాపారాల్లో ఒత్తిళ్లు, ఆర్థిక సమస్యలూ యువతరాన్ని ఆత్మహత్యలవైపు మళ్లిస్తున్నాయి. జీవితంలో అనుకున్నవి జరగనప్పుడు నిరాస, నిస్పృహలు చోటుచేసుకుని, కుంగిపోవడం సహజం. అటువంటి వారికి ధైర్యం చెప్పి, జీవితం మీద ఆశలు కల్పించాలి.

తమిళనాడులో..: ఇక రైతు ఆత్మహత్యల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. అప్పుల్లో చిక్కుకుని ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల వార్తలు నిత్యం పేపర్లో చదువుతూనే ఉంటాం. క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉండడంతో అవి తాగి రైతులూ, కౌలురైతులూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అందుకని తమిళనాడుకు చెందిన 'స్నేహ సూసైడ్ ప్రివెన్షన్ సెంటర్' గ్రామాల్లో లాకర్ల తరహాలో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటుచేసి రైతులంతా మందుల్ని ఆ కేంద్రాల్లోనే భద్రపరిచేలా చర్య తీసుకుంది. అవసరమైనప్పుడు వాటిని తీసుకుని వాడి, మళ్లీ అక్కడే పెట్టేయాలి. వాడేటప్పుడు కూడా రైతుల్ని కార్యకర్తలు

పర్యవేక్షించేవారు. దాంతో రైతు ఆత్మహత్యలు గణనీయంగా తగ్గడంతో పలు గ్రామాలకు ఈ విధానాన్ని విస్తరించారు. పూణెలోని 'సెంటర్ ఫర్ మెంటల్ హెల్త్ లా అండ్ పాలసీ' అనే సంస్థ గ్రామీణ యువతకు ఆత్మహత్యల నివారణ ప్రాధాన్యాన్ని వివరిస్తూ.. సంకేతాల్ని గుర్తించి, మనోనిబ్బరాన్ని కలిగించే విధంగా శిక్షణ ఇస్తోంది.

ప్రభుత్వ చర్యలు, కృషి..: పిల్లల నిరాదరణవలనో, ఒంటరితనంతోనో వృద్ధులు బలవన్మరణాలకు పాల్పడుతున్న ఘటనలూ పెరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఆత్మహత్యల పరిణామాలను చూసిన ఐక్యరాజ్యసమితి 2030 నాటికి ఆత్మహత్యల్ని మూడొంతులు తగ్గించాలన్న లక్ష్యంతో జాతీయ విధానాలు రూపొందించాల్సిందిగా దేశాలన్నింటికీ సూచించింది. మన దేశం 2022లో 'నేషనల్ సూసైడ్ ప్రివెన్షన్ స్ట్రాటెజీ' ని ప్రారంభించింది. దీని లక్ష్యం 2030 కల్లా ఇప్పటి ఆత్మహత్యల రేటుని పది శాతం తగ్గించడం. కానీ ఆచరణలో అటువంటి చర్యలు ఎక్కడా కనిపించడంలేదు. వెంటనే ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ఆత్మహత్యల నివారణ దిశగా చర్యలు చేపట్టాలి. విద్యాసంస్థల్లో, కార్యాలయాల్లో, అపార్ట్‌మెంట్ కాంప్లెక్సుల్లో అవగాహనా కార్యక్రమాలనూ, వర్క్‌షాపులనూ నిర్వహించాలి. జిల్లాల వారీగా మెంటల్ హెల్త్ కేంద్రాలను ఏర్పాటు చేసి, ఆత్మ హత్యల నివారణ సేవలు అందు బాటులో ఉండేలా చూడాలి. విద్యా సంస్థల్లోనూ మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యమివ్వడం లాంటి చర్యలు తీసుకోవాలి.

'కుటుంబమైనా సమాజమైనా ఆత్మహత్యలకు దారితీస్తున్న కారణాల మీద దృష్టి పెట్టాలి. మన చుట్టూ ఉన్న వ్యక్తులు, పిల్లలు ఒత్తిడికి గురవుతున్నట్లు గుర్తిస్తే.. వారి ప్రవర్తనను తప్పు పట్టకండి. మనసు విప్పి మాట్లాడేలా ప్రోత్సహించండి.. ఓపిగ్గా వినండి. "నీకు నేనున్నాను!" అనే భరోసా ఇవ్వండి. ప్రమాదకరమైన వస్తువులేవీ వారి పరిసరాల్లో లేకుండా చూడండి. ఒత్తిడి తగ్గి, వాళ్లు మామూలుగా అయ్యేవరకూ ఒంటరిగా వదలకండి. వారితో మాట్లాడి, ధైర్యాన్నివ్వండి!' అని మానసిక నిపుణులు చెబుతున్నారు. మరి ఇలా చేస్తే కొంతైనా ఆత్మహత్యలు తగ్గిపోతాయి.

గృహహింసతో..: మహిళల ఆత్మహత్యల్లో 40 శాతం ఒక్క మనదేశంలోనే జరుగుతున్నాయంటోంది ప్రపంచ ఆరోగ్య సంస్థ. దాదాపు అరగంటకో మహిళ ప్రాణం తీసుకుంటుంది. అందుకు కారణాలు ఒకటీ రెండూ కాదు బాల్య వివాహాలు, బలవంతపు పెళ్లిళ్లు, గృహహింస, వరకట్న వేధింపులు, అత్తింటివారి వేధింపులూ, అనారోగ్యాలూ, ఆర్థిక సమస్యలు.. ఇలాంటివెన్నో మహిళలను మానసికంగా వేదనకు గురిచేస్తున్నాయి. దాంతో వారు క్షణికావేశంతో నిర్ణయం తీసుకుని, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తమ తర్వాత బిడ్డలు అనాథలుగా

మిగలకూడదని పిల్లల్ని చంపి తాము చనిపోతున్న సంఘటనలూ జరుగుతున్నాయి. మూడోవంతు చావులకు గృహహింస కారణమని నివేదికలు తేల్చాయి. వీటి నివారణ దిశగా ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకోవాలి. ఇటువంటి ఘటనలు చూసిన వారంతా మానవత్వంతో స్పందించాలి. మహిళలకు అండగా నిలబడాలి. అప్పుడేవారు ఆ ఆలోచన నుంచి బయటపడతారు. వైవాహిక జీవితంలో ఇద్దరి మధ్యా సరైన అవగాహన లేకపోవడం, ఆర్థిక ఇబ్బందులు, ప్రణాళిక లేని ఖర్చులు, అప్పులు ఇరువురినీ ఆత్మహత్యకు పురిగొల్పుతాయి. ఇటువంటివారికీ కౌన్సెలింగ్ చాలా అవసరమని నిపుణులు చెబుతున్నారు.

# సూక్ష్మ రుణాలు-నిలువు దోపిడీ..?

భర్త చేసిన అప్పు చెల్లించనందుకు కుప్పంలో 'శిరీష' అనే మహిళను నడిరోడ్డుపై ఈడ్చుకెళ్లి చెట్టుకు కట్టేసి చిత్రహింసలు పెట్టారు. నన్ను క్షమించు నేను భరించలేక పోతున్నా అంటూ అప్పుల వారి వేధింపులకు ఉరివేసుకుని 'కృష్ణ ప్రియ' చనిపోయింది. ఆమె తాడేపల్లిలోని నులకపేటలో ఓ పూజారి భార్య. కాల్‌మనీ కాటుకు బలయ్యింది. అప్పులు ఇచ్చిన వారి వేధింపులు భరించలేక రోజూ ఎక్కడో చోట మధ్యతరగతి కుటుంబాల వారు, యువకులు, కౌలు రైతులు, చిరు వ్యాపారులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అనేక కేసులు నమోదు కూడా కావడం లేదు. ఈ నేపథ్యంలో ఐద్వా జులై 29న విజయ వాడలో మైక్రో సంస్థల ద్వారా, పొదుపు గ్రూపుల నుండి ఇబ్బందులు ఎదుర్కుంటున్న బాధితుల బహిరంగ విచారణ నిర్వహిం చింది. దీనికి ముందు రాష్ట్రంలో మైక్రో ఫైనాన్స్ తీసుకున్న వారిపై సర్వే నిర్వహించింది.

సర్వే వివరాలు: 9 జిల్లాల నుండి ఈ సర్వే జరిగింది. ఇందులో 77 కుటుంబాలకు పురుషులు యజమానులు కాగా, 50 కుటుంబాలు స్త్రీల యాజమాన్యంలో (38 శాతం) ఉన్నాయి. కుటుంబ నిర్వహణలో స్త్రీల బాధ్యత పెరగడం గమనించవచ్చు. కోవిడ్ ముందు 54 మంది (41 శాతం) మహిళలు పనిలో ఉండగా కోవిడ్ తదనంతరం 76 (61 శాతం) మంది పనులు చేస్తున్నారు. పనులకు వెళ్ళాల్సిన ఆవశ్యకత పెరిగింది. కానీ వారికి తగినంత పని లేదు. ఇందులో నెలకు రూ. 10000 కంటే తక్కువగా ఆదాయం వస్తున్న కుటుంబాలు 101. 9 మంది అంటే 7 శాతం కుటుంబాలలో ప్రత్యేక ప్రతిభావంతులు ఉన్నారు. కేవలం 4 కుటుంబాలకు మాత్రమే భూమి ఉంది. 75 కుటుంబాలకు (57 శాతం) మాత్రమే సొంత ఇల్లు వుంది. పట్టణ ప్రాంత కుటుంబాలకు చెందిన 80 మందిలో 46 మంది జాబ్ కార్డు కోరుతున్నారు. 67 మందికి మైక్రో సంస్థలే ప్రధాన ఆర్థిక వనరు. 57 మంది పొదుపు గ్రూపుల కారణంగా జాతీయ బ్యాంకులలో రుణాలు ఎక్కువగా తీసుకోగలిగారు. అయినా వీరు కూడా అవసరం మేరకు, జాతీయ బ్యాంకుల నిబంధనల కారణంగా (హామీ లేకుండా) రుణాలు పొందలేక వడ్డీ వ్యాపారులను, మైక్రో సంస్థలను ఆశ్రయిస్తున్నారు.

ఇందులో 47 మంది లక్ష రూపాయల లోపు రుణాలు తీసుకోగా 18 మంది రూ.2,50,000 లోపు, 35 మంది రూ. 2.5 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు రుణాలు తీసుకున్నారు. ఇందులో 56 శాతం మందికి ఎంత వడ్డీ చెల్లిస్తున్నారో తెలియదు.

ఏ అవసరాల నిమిత్తం ఈ రుణాలు?: 37 మంది పిల్లల చదువుల కోసం, 25 మంది ఇంటి నిర్మాణం, మరమ్మతుల కోసం, 23 మంది గత అప్పుల చెల్లింపుల కోసం, 15 మంది వైద్యం కోసం అప్పులు చేశారు. మరొక షార్ట్ సర్వే ద్వారా 78 మంది అప్పుల వివరాలు కూడా సేకరించడం జరిగింది. ఇందులో 68 మంది డ్వాక్రా సభ్యులుగా ఉన్నారు. వీరిలో కుటుంబ ఖర్చుల నిమిత్తం 36, మంది ఇంటి నిర్మాణం కోసం 32, వైద్యం కోసం 21, పిల్లల చదువుల నిమిత్తం 19, వస్తువుల కొనుగోలు కోసం 5, కుటుంబ వేడుకలు కోసం ఇద్దరు అప్పులు చేశారు. ఒకటికి మించిన అవసరాల కోసం అప్పు చేసిన వారు కూడా ఉన్నారు. మైక్రో రుణాల చట్టం ప్రకారం ఏ విధమైన హామీ తీసుకోకూడదు. కానీ 73 మంది మహిళలు ఇంటి స్థలం (అసైన్డ్ కూడా), ఇల్లు, బంగారం ఇతర విలువైన వస్తువులు వాటితో పాటు రేషన్ కార్డు, ఆధార్, ఓటరు కార్డు వంటివి హామీగా ఇచ్చారు. ఆ తర్వాతే రుణాలు ఇచ్చారు. చట్ట ప్రకారం వారికి వచ్చే ఆదాయంలో సగం వరకు మాత్రమే అప్పు ఇవ్వాలి. వారు చెల్లించవలసిన వడ్డీ కూడా నెల ఆదాయంలో సగం మాత్రమే ఉండాలి. కానీ ఏ నిబంధనా పాటించడం లేదు. 2024 సెప్టెంబర్‌లో నాబార్డ్ ప్రకటించిన గ్రామీణ సర్వే నివేదిక ప్రకారం 40 శాతం ప్రజలకు రుణ భారం పెరిగింది. పొదుపు రేటు 2022లో 7 శాతం ఉండగా 2024 నాటికి 5 శాతానికి తగ్గింది.

2023 ఫిబ్రవరిలో ఎస్.కె.ఎస్ మైక్రో ఫైనాన్స్ లిమిటెడ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఎ.పి కేసులో హైకోర్టు తీర్పు ఇస్తూ ఆర్బీఐ దగ్గర నమోదైన సంస్థలు ఏపీ చట్టం పరిధిలోకి రావని తీర్పు ఇచ్చింది. దీంతో తిరిగి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విచ్చలవిడిగా 2010 మాదిరిగా అప్పులు, వడ్డీల వేధింపులు పెరిగాయి. ఇది ప్రజలను పీడిస్తున్న ముఖ్యమైన ఆర్థిక, సామాజిక సమస్యగా మారింది.

సత్తెనపల్లి మండలంలోని రెంటపాళ్ళ గ్రామం నుంచి వచ్చిన ఒక మహిళ మాట్లాడుతూ ట్రాక్టర్ రుణం తీసుకున్న తమ కుటుంబం అనారోగ్యానికి గురై ఏ రకంగా దిక్కు లేని స్థితికి నెట్టబడిందో తెలిపింది. సర్వేలో పాల్గొన్న వారిలో 40 మంది చదవలేని వారు. విద్య లేని కారణంగా వారు రకరకాలుగా మోసపోతున్నారు. సరళీకరణ విధానాలు ఈ అప్పులు పెరగడానికి ప్రధాన కారణంగా సర్వేలో వెల్లడైంది. ఇంటి నిర్మాణానికి 6 లక్షల రూపాయలు ఖర్చవుతుంది కానీ ప్రభుత్వం ఇచ్చేది రూ.2 లక్షలకు మించదు. 37 మంది మహిళలు పిల్లల చదువుల కోసం రుణాలు తీసుకున్నారు. ఉచిత విద్య, నాణ్యమైన విద్య కనుమరుగయ్యాయి.

ఫీజు రీయింబర్స్‌మెంట్ రాదు. ఇంటర్ విద్య నుండి ప్రభుత్వ కాలేజీలు అందుబాటులో లేవు. 15 మంది వైద్యం కోసం రుణాలు తీసుకున్నారు. వైద్య ఖర్చులు పెరగడం వల్ల అప్పులు చేయవలసిన స్థితికి నెట్టబడుతున్నారు. ధరల పెరుగుదల, ఉపాధి లేకపోవడం కారణంగా కుటుంబంలో రోజువారీ ఖర్చులకు కూడా అప్పులు చేయవలసి వస్తున్నది. కనీస అవసరాలు తీర్చలేని ప్రభుత్వ విధానాలే ప్రజల అప్పులకు కారణమని ఈ సర్వే వివరాలు చాలా స్పష్టంగా తెలియచేస్తున్నాయి. ఇది తీవ్రమైన సామాజిక, ఆర్థిక అభద్రతకు కారణమవుతున్నది.



అయితే అప్పులు తీర్చలేక జరుగుతున్న ఆత్మహత్యలను వ్యక్తిగతమైనవిగా చూస్తున్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ అప్పులు చేయడం సహజమైన విషయమే అన్నట్లు ప్రచారం చేస్తున్నది. నేటి భారత సమాజం శ్రమ దోపిడితో పాటుగా వడ్డీల రూపంలో కూడా పేదల మూలుగలు పీల్చుతున్నది. అవసరం ప్రజలదన్నట్లు చిత్రీకరిస్తున్నది. అప్పు అవసరంగా మారింది. అప్పు ఇచ్చేవారు చట్టానికి వ్యతిరేకంగా అదనపు వడ్డీలు వసూలు చేయడాన్ని, వేధించడాన్ని, అప్పుల ఊబిలోకి దించడాన్ని కూడా సహజంగా చూసేలా తయారైంది.


పైగా ప్రజలను జాయింట్ గ్రూపులుగా ఏర్పాటు చేసి ఒకరు అప్పు చెల్లించ లేని స్థితి వస్తే ఇరుగు పొరుగు వారి చేతనే ఒత్తిడి చేయిస్తారు. అప్పుల పాలవుతున్న కుటుంబాలకు ఏ రకమైన మద్దతు లేని స్థితికి నెట్టబడుతున్నారు. ఎవరు మాత్రం ఏం చేస్తారు? అప్పు చేశాను కాబట్టి ఏదో ఒక విధంగా అప్పు తీర్చాల్సిందే అన్నంతగా లోబడిపోయే పరిస్థితులు సమాజంలో పెరిగాయి. దోపిడీని వ్యతిరేకించి ప్రజల పట్ల సానుభూతితో ఉండే వారు కూడా పెట్టుబడిదారీ వ్యవస్థ మాయాజాలంలో పడిపోతారు. ఆ మాత్రం అప్పు ఇస్తున్నారంటూ దోపిడీదారుల పక్షం అవుతారు. ఇక పోలీసు, ప్రభుత్వ అధికారులు కూడా వారి పక్షమే. వడ్డీ వ్యాపార నిరోధ చట్టాలు నిర్వీర్యమవుతాయి. కోర్టులు కూడా వ్యాపారుల వైపే!

చావులు తప్ప మార్గం లేదా?: మైక్రోఫైనాన్స్ బాధితుల ఆత్మహత్యలు పెరగడంతో 2011లో ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఈ నేపథ్యంలో మైక్రో ఫైనాన్స్ చట్టం చేయాల్సి వచ్చింది. దాంతో అదనపు వడ్డీల దోపిడీ నుండి తాత్కాలికంగా ఉపశమనం పొందారు. ఇటీవల తమిళనాడులో ప్రజాసంఘాల, ఐద్వా తదితర సంఘాల ఆందోళన తదనంతరం 2025 ఏప్రిల్‌లో మైక్రోఫైనాన్స్ చట్టం చేశారు. వ్యక్తులుగా ఈ సమస్య పరిష్కారం చేసుకోవడం సాధ్యం కాదు. సామూహికంగా కదలాలి. ప్రజల కోసం పని చేసే అన్ని సంస్థలు వడ్డీ దోపిడీని అరికట్టేందుకు కదలాలి. బతకడం కోసం అప్పులు చేయాల్సి వస్తున్న ప్రభుత్వ విధానాలను నిలదీయాలి.

ఈ నేపథ్యంలో ఐద్వా రాష్ట్ర కమిటీ బాధిత మహిళలతో నిర్వహించిన ప్రజా విచారణ ఓ చిరు ప్రయత్నం. ఈ విచారణ ప్రభుత్వ బాధ్యతను ఎత్తిచూపింది. రుణ సంస్థల నియంత్రణ కీలకమని ఏకోన్ముఖంగా తీర్పు ప్రకటించారు. వేధింపులకు గురిచేస్తున్న కంపెనీలపై కేసులను నమోదు చేయాలి. చేయించాలి. అప్పులను రద్దు చేయాలి. అప్పులు అవసరం లేకుండా కుటుంబ నిర్వహణకు ప్రభుత్వం విద్యా, వైద్యం, ఇంటి నిర్మాణం లాంటి కనీస సదుపాయాలకు బాధ్యత వహించాలి. వడ్డీ లేని రుణాలు, సులభ వాయిదాలలో చెల్లించే విధంగా రుణ సదుపాయం ప్రభుత్వ బ్యాంకుల ద్వారా కల్పించాలి.

## ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపీ.. 88.73 వద్ద దేశీయ కరెన్సీ

ముంబై: ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా డాలర్ ముందు భారతీయ కరెన్సీ రూపాయి వెలవెలబోతున్నది. పడుతూలేస్తూ సాగుతున్న రూపీ విలువ.. మంగళవారం ట్రేడింగ్‌లో మరో ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. ఈ ఒక్కరోజే 45 పైసలు నష్టపోయిన రూపాయి.. డాలర్‌తో పోల్చితే మునుపెన్నడూ లేనివిధంగా 88.73 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలోనైతే 88.82 స్థాయికి క్షీణించింది. అయితే తిరిగి కోలుకోవడంతో నష్టాల తీవ్రత తగ్గినట్లైంది. ఓవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. హెచ్-1బీ వీసా దరఖాస్తు ఫీజును ఏకంగా లక్ష డాలర్లకు పెంచడంతో భారతీయ ఐటీ సేవల ఎగుమతులకు గట్టి దెబ్బే తగిలింది. మరోవైపు నిరంతరాయంగా దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ ఫండ్స్ తరలిపోతుండగా.. ఇంకోవైపు స్టాక్ మార్కెట్లు వరుస నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ నేపథ్యంలో రూపాయి జీవనకాల కనిష్ఠ స్థాయిలకు బలహీనపడింది. ఈ పరిణామాలన్నింటిపై ఇప్పుడు మార్కెట్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పెరిగిన హెచ్-1బీ వీసా దరఖాస్తు రుసుముతో మునుపటిలాగా భారతీయులు అమెరికాకు వెళ్లే వీలుండదని, ఇదే జరిగితే దేశంలోకి రెమిటెన్సులు తగ్గి డాలర్ల రాక పడిపోయే ప్రమాదం ఉందని అంటున్నారు. డాలర్‌కు డిమాండ్ అంతకంతకూ పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో.. ఐటీ ఎగుమతుల పతనం, రెమిటెన్స్‌లకు బ్రేక్ వంటివి భారతీయ ఫారెక్స్ నిల్వలను ప్రభావితం చేస్తాయని, దీనికి రూపాయి నష్టాలు తోడైతే మరింత వేగంగా డాలర్లు కరిగిపోవచ్చని విశ్లేషిస్తున్నారు. సోమవారం కూడా డాలర్‌తో చూస్తే రూపాయి విలువ 12 పైసలు తగ్గిన సంగతి విదితమే. ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా రూపాయి విలువ రూ.3కుపైగా నష్టపోవడం గమనార్హం. గత ఏడాది డిసెంబర్ 31న డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 85.64 వద్ద ముగిసింది. ఇప్పుడు 88.73 వద్ద ఉండగా.. గడిచిన దాదాపు ఈ 9 నెలల్లో 3.09 పైసలు పడిపోయినట్లైంది. ఈ క్రమంలో ప్రస్తుత పరిస్థితులు రాబోయే 3 నెలల్లో రూపాయి విలువను ఇంకా దిగజార్చగలవన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలాఉంటే రూపాయి విలువ తగ్గినకొద్దీ దేశంలోకి జరిగే దిగుమతులు భారమైపోగలవు. ధరలు పెరిగి ద్రవ్యోల్బణానికి దారితీస్తే.. ధరల అదుపునకు ఆర్బీఐ వడ్డీరేట్లను మళ్లీ పెంచుతూపోవచ్చు. చివరకు దేశ ఆర్థిక వృద్ధే కుంటుపడే ప్రమాదం ఉందని ఎక్స్‌పర్ట్స్ హెచ్చరిస్తున్నారు. అమెరికా వీసా ఫీజు పెంపు.. భారతీయ మార్కెట్ సెంటిమెంట్లను దెబ్బతీసింది. విదేశీ పెట్టుబడుల ఉపసంహరణలకూ దారితీసింది. దీంతో రూపాయి మున్ముందు సెషన్లలో ఇంకా బలహీనపడవచ్చని అనుకుంటు న్నాం. అయితే అంతర్జాతీయ మార్కెట్‌లో తగ్గుతున్న ముడి చమురు ధరలతో రూపాయికి కొంత బలం చేకూరే వీలుందని అంచనా. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోక్యం కూడా రూపాయి విలువను పెంచగలదు.



## ఏడాదిగా పసిడి నాన్ స్టాప్ ర్యాలీ

### - ఐదేళ్లలో రెట్టింపునకు పైగా పెరుగుదల
### -రూ.2 లక్షలకు చేరుతుందని అంచనా

ఆభరణ ప్రియులకే కాదు, ఇన్వెస్టర్లు, చివరికి సెంట్రల్ బ్యాంకులకు సైతం పసిడిపై మక్కువ పెరిగింది. ఫలితంగా ఇటీవలి కాలంలో బంగారం ధరలు ఆకాశమే హద్దు అన్న రీతిలో ఎప్పటికప్పుడు కొత్త రికార్డులను నమోదు చేస్తున్నాయి. ముఖ్యంగా 2025లోనే పసిడి ధర 50 శాతం, వెండి ధర 55 శాతం చొప్పున పెరిగాయి. బంగారం ధర గత డిసెంబర్ చివరికి ఉన్న రూ.78,950 నుంచి చూస్తే 10 గ్రాములపై నికరంగా రూ.39,950 ర్యాలీ చేసింది. వెండి సైతం కిలోకి నికరంగా రూ.49,900 మేర ఈ ఏడాది పెరిగింది. ఈక్విటీ, డెట్.. ఇలా ఏ ఇతర సాధనంతో పోల్చి చూసినా గడిచిన ఏడాది కాలంలో బంగారం, వెండి ముందు వెలవెలబోయాయి. గత ఐదేళ్లలో ఎంసీఎక్స్ మార్కెట్లో 24క్యారట్ బంగారం 112 శాతం ర్యాలీ చేసింది. 2020 సెప్టెంబర్ 19న రూ.51,169 వద్ద ఉంటే, ఇప్పుడు రూ.1,09,388కి చేరుకుంది. ఈ ర్యాలీ చూసి మరింత మంది ఇన్వెస్టర్లు బంగారం, వెండిలో పెట్టుబడులకు ముందుకు వస్తుండడం, సెంట్రల్ బ్యాంకులు సైతం డాలర్ స్థానంలో బంగారానికి వెయిటేజీ పెంచడం ధరలకు మరింత ఆజ్యం పోస్తోంది. గత ఏడాది కాలంలో డాలర్‌తో రూపాయి విలువ 83.48 నుంచి 88.73కు (6 శాతానికి పైన) పడిపోయింది. బంగారం దిగుమతులపై ఆధారపడడంతో రూపాయి బలహీనత దేశీయంగా అధిక ధరలకు కారణమవుతోంది. ఢిల్లీ మార్కెట్లో పసిడి, వెండి సరికొత్త జీవిత కాల గరిష్ఠాలను నమోదు చేశాయి. సోమవారం 10 గ్రాములకు పసిడి (99.9 శాతం స్వచ్ఛత) రూ.2,200 లాభపడగా, మంగళవారం మరో రూ.2,700 పెరిగి రూ.1,18,900 స్థాయికి చేరింది. డాలర్‌తో రూపాయి బలహీనత నేపథ్యంలో బంగారంలో పెట్టుబడుల డిమాండ్ పెరిగినట్టు ట్రేడర్లు చెబుతున్నారు. ఢిల్లీ మార్కెట్లో వెండి కిలోకి రూ.3,220 పెరిగి రూ.1,39,600 స్థాయిని తాకింది. అంతర్జాతీయంగా చూస్తే కామెక్స్ ఫ్యూచర్స్‌లో పసిడి ఔన్స్‌కు 36 డాలర్ల వరకు పెరిగి 3,811 డాలర్లకు చేరుకుంది. వచ్చే ఏడాది కాలంలో బంగారం ధరలు 15%-%20 శాతం మేర పెరగొచ్చని త్రివేష్ అంచనా వేశారు. "ఫెడ్ వడ్డీ రేట్ల కోతను కొనసాగిస్తే, డాలర్ బలహీన పడుతుంది. ఇది బంగారం ధరలు పెరిగేందుకు మద్దతునిస్తుంది"అని పేర్కొన్నారు. తక్కువ వడ్డీ రేట్లు ఎక్కువ కాలం కొనసాగితే, ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడులకు డిమాండ్ సంస్థాగతంగా కొనసాగుతుందని, అటువంటి పరిస్థితుల్లో వచ్చే ఐదేళ్లలో 10 గ్రాముల పసిడి ధర రూ.1.7 లక్షలకు చేరుకోవచ్చని మనీష్ శర్మ అంచనా వేశారు. 2026 మధ్య నాటికి అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర 4,000 డాలర్లను అధిగమించొచ్చన్నారు. 2%-%5 ఏళ్లలో 5,000 డాలర్లకు వెళ్లొచ్చని (రూ.1,50,000%-%1,70,000) చెప్పారు. జెఫరీస్ ఈక్విటీ స్ట్రాటజీ గ్లోబల్ హెడ్ క్రిస్టోఫర్ ఉడ్ సైతం బంగారం ధరలు ఇక్కడి నుంచి మరింత పెరగొచ్చని అభిప్రాయపడ్డారు. రానున్న కాలంలో ఔన్స్‌కు 6,600 డాలర్లకు చేరుకోవచ్చని (ఇక్కడి నుంచి 70 %కి పైన, అంటే మన దగ్గర రూ. 2 లక్షలు) అంచనా వేశారు. కరోనా విపత్తు నుంచి పుత్తడి ధరల పెరుగుదల మొదలైంది. ఆ తర్వాత ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం మొదలు పెట్టడం, మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్%-%పాలస్తీనా%-%ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు ఇవన్నీ భౌగోళికంగా అనిశ్చితులను రాజేశాయి. గతేడాది రెండో పర్యాయం అమెరికా అధ్యక్ష పీఠమెక్కిన డోనాల్డ్ ట్రంప్ సుంకాల పోరుకు తెరతీయడం విలువైన లోహాలకు డిమాండ్‌ను మరింత పెంచింది. సంప్రదాయ డెట్, ఈక్విటీల స్థానంలో ఇన్వెస్టర్లు సురక్షిత సాధనమైన బంగారంలోకి పెట్టుబడులను పెంచుతూ రావడం ధరలకు మద్దతుగా నిలుస్తోంది. అమెరికా రుణ భారం భారీగా పెరిగిపోయిన తరుణంలో డాలర్‌కు బదులు సెంట్రల్ బ్యాంకుల బంగారం కొనుగోళ్లకు ప్రాధాన్యం ఇస్తుండడంతో పసిడి ధరలు దిగొస్తాయన్న అంచనాలు తలకిందులవుతున్నాయి. గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడులు ధరలకు ప్రేరణనిస్తున్నట్టు ఆనంద్‌రాఠి షేర్ అండ్ స్టాక్ బ్రోకర్స్ కమోడిటీ విభాగం ఏవీపీ మనీష్ శర్మ చెప్పారు. '2005లో 24క్యారట్ బంగారం ధర (10 గ్రాములు) రూ.7,000 వద్ద ఉంది. 2010 నాటికి రూ.18,500కు పెరిగింది. 2015లో రూ.26,300 వద్ద ఉంది. 2025 సెప్టెంబర్‌లో రూ.1,18,000కు చేరుకుంది. ఈ ఏడాది ఆగస్ట్‌లో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి పెట్టుబడులు 36 శాతం పెరిగాయి. ఈ ట్రాక్ రికార్డును పరిశీలిస్తే దీర్ఘకాలంలో బంగారం బలంగా నిలబడుతుంంది' అని చెప్పారు. యూఎస్‌లో లిస్టెడ్ గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడులు 215 బిలియన్ డాలర్లకు చేరినట్టు శర్మ తెలిపారు.




## ప్రతీ రియల్‌ఎస్టేట్ ప్రాజెక్ట్‌కు క్యూఆర్ కోడ్

హైదరాబాద్: తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (టీజీ రెరా) సాంకేతికతను మరింత బలోపేతం చేయనుంది. గృహ కొనుగోలుదారులకు, పెట్టుబడిదారులకు పారదర్శక, వేగవంతమైన సేవలను అందించేందుకు సాంకేతికతను వినియోగించనుంది. ఇందులో భాగంగా టీజీ రెరా కార్యాలయంలో కియోస్క్‌ను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఎలాగైతే బ్యాంకింగ్ రంగంలో కియోస్క్‌లు చిన్నపాటి బ్యాంక్ అవుట్‌లెట్ లాగా పనిచేస్తాయో.. అదే తరహాలో కస్టమర్లు టీజీ రెరా సేవలన్నీ ఈ కియోస్క్ ద్వారా పొందే వీలుంటుంది. గృహ కొనుగోలుదారులు టీజీ రెరా కార్యాలయాన్ని నేరుగా సందర్శించే అవసరం లేకుండా టీజీ రెరా ప్రాథమిక సేవలన్నీ ఈ కియోస్క్ ద్వారా అందుకోవచ్చని ఓ టీజీ రెరా అధికారి తెలిపారు. ఇది అందుబాటులోకి వస్తే దేశంలో రెరా కియోస్క్ ఏర్పాటు చేసిన తొలి, ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. టీజీ రెరా మొబైల్ అప్లికేషన్ (యాప్)ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. సాంకేతిక అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయని, ఏప్రిల్‌లో యాప్ అందుబాటులోకి వస్తుందని ఓ అధికారి తెలిపారు. దీంతో పాటు క్విక్ రెస్పాన్స్ (క్యూఆర్) కోడ్ సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావాలని టీజీ రెరా అధికారులు నిర్ణయించారు. నిర్దిష్ట ప్రాజెక్ట్ సమాచారమంతా ఈ క్యూఆర్ కోడ్‌లో నిక్షిప్తమై ఉంటుంది. ప్రాజెక్ట్‌కు బయట వీక్షకులకు కనిపించేలా క్యూఆర్ కోడ్‌ను డిస్‌ప్లే చేయాల్సి ఉంటుంది. ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే చాలు ప్రాజెక్ట్ డెవలపర్, ప్రమోటర్, అపార్ట్‌మెంట్ల సంఖ్య, అనుమతులు.. ఇలా ప్రాజెక్ట్ గురించి సమస్త సమాచారం ఇట్టే తెలిసిపోతుంది.




డెవలపర్లు ప్రాజెక్ట్ ప్రమోషన్, అడ్వర్టయిజింగ్ సందర్భాలలో క్యూఆర్ కోడ్‌ను తప్పనిసరిగా పబ్లిష్ చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే మహారాష్ట్రలో 2023 ఆగస్టులో మహా రెరా ఈ క్యూఆర్ కోడ్‌లను ప్రవేశపెట్టింది. 2017 జులైలో మొదలైన టీజీ రెరాలో ఇప్పటివరకు 10,043 ప్రాజెక్ట్‌లు నమోదయ్యాయి. 4463 మంది స్థిరాస్తి మధ్యవర్తులు, ఏజెంట్లు రిజిస్టరయ్యారు. అలాగే ఇప్పటివరకు టీజీ రెరాకు 2,340 ఫిర్యాదులు అందగా.. సాహితీ ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్, జయత్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వైవీఆర్ కన్‌స్ట్రక్షన్స్, సత్యనారాయణ మూల, శ్రీఅమేయా కన్‌స్ట్రక్షన్స్, శ్రీనివాస్ కాకర్ల ఏడుగురు ప్రమోటర్లు/ ఏజెంట్లను డిఫాల్టర్లుగాగుర్తించారు. 500 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మించేనివాస, వాణిజ్య ప్రాజెక్ట్‌లతో పాటు 8, అంతకంటే ఎక్కువ అపార్ట్‌మెంట్లు, నిర్మాణాలను టీజీ రెరాలో నమోదు చేసుకోవాల్సిందే.

# సినిమా..

## 22 రోజుల్లో 260 కోట్లు..



ఈ ఏడాది బాక్స్ ఆఫీస్ వద్ద సర్ప్రైజ్ హిట్స్ గా నిల్చినవి చాలానే ఉన్నాయి. కచ్చితంగా సూపర్ హిట్ అవుతుంది అనుకున్న సినిమాలు అట్టర్ ఫ్లాప్ అవ్వగా, అసలు ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన సినిమాలు మాత్రం ఆడియన్స్ మైండ్ బ్లాక్ అయ్యేలా చేశాయి. అలాంటి చిత్రాల్లో ఒకటి 'లోక'. మలయాళంస్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నిర్మాతగా వ్యవహరించిన ఈచిత్రంలో కళ్యాణి ప్రియదర్శన్ ప్రధాన పాత్ర పోషించింది. మలయాళంలో మోహన్ లాల్ సినిమాల రికార్డ్స్ నికూడా బద్దలు కొట్టిన ఈచిత్రం22రోజులు పూర్తి చేసుకోగా బాక్స్ ఆఫీస్ వద్ద 262కోట్ల రూపాయిల గ్రాస్ వసూళ్లను రాబట్టినట్టు చెప్తున్నారు ట్రేడ్ విశ్లేషకులు. ఇంత వసూళ్లను రాబట్టిన ఈసినిమా ఎందుకో తెలుగువెర్షన్‌లో ఇంకా ఎక్కువవసూళ్లను రాబట్టిఉంటే బాగుండేది అనిపించిందిప్రముఖ నిర్మాత నాగవంశీ ఈచిత్రం తెలుగు వెర్షన్ రైట్స్‌ని కొనుగోలు చేశాడు. కేవలం మూడుకోట్ల రూపాయిల పెట్టుబడితోఆయన దాదాపుగానాలుగు కోట్ల 30లక్షల రూపాయలకు పైగా లాభాలను సొంతం చేసుకున్నాడు. ట్రేడ్ పండితుల అంచనా ప్రకారం ఈ సినిమాకు 15 కోట్ల రూపాయల కుపైగా గ్రాస్ వసూళ్లురాగా, 7కోట్ల 80లక్షల రూపాయిల షేర్ వసూళు వచ్చాయి. ఇంకా ఎక్కువ వసూళ్లు రావొచ్చు, కానీ ఎందుకో అనుకున్న టార్గెట్ ని చేరుకోలేదు అనిపించింది. తెలుగు లో బిజినెస్ ప్రకారం చూస్తేడబుల్ బ్లాక్ బస్టర్ కానీ, కనీసం 30కోట్ల షేర్ వచ్చి ఉండుంటే బాగుండేది అని విశ్లేషకుల అభిప్రాయం.


ఇకమిగిలినభాషల్లో వచ్చిన వసూళ్లను ఒకసారి పరిశీలిస్తే కేరళ నుండి 96కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టిన ఈ సినిమా,తమిళనాడు నుండి 18 కోట్ల 13కర్ణా టక నుండి 13 కోట్లు,రెస్ట్ ఆఫ్ఇండియా నుండి 7కోట్ల 30లక్షలు, ఓవర్సీస్ నుండి 112కోట్ల రూపాయిల గ్రాస్ వసూళ్లు వచ్చాయి. ఓవరాల్‌గా ప్రపంచవ్యాప్తంగా 262 కోట్ల రూపాయిల గ్రాస్‌వసూళ్లు, 115 కోట్ల రూపాయిల షేర్ వసూళ్లు వచ్చాయి.

## సెప్టెంబర్ సినిమాలకు కలసి వచ్చింది



ఈ సెప్టెంబర్‌లో థియేటర్‌లు కళకళలాడుతున్నాయని అనిల్ రావిపూడి పేర్కొన్నారు. ఇది సక్సెస్‌ఫుల్ సెప్టెంబర్ అన్నారు. వరుస సినిమాలతో పండగ వాతావరణం నెలకొందని.. ఇదే కొనసాగాలని కోరుకుంటున్నానని అన్నారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కిష్కింధపురి' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిపాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. తాజాగా ఆడియన్స్‌కు ధన్యవాదాలు చెబుతూ టీమ్ హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ ఈవెంట్‌కు దర్శకుడు అనిల్ రావిపూడి, బాబీ, అనుదీప్, వశిష్ఠలతో పాటు– హీరో సాయి దుర్గా తేజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హారర్ సినిమాలు ఎలా ఉన్నా అందరూ ఆదరణ సొంతం చేసుకుంటాయని అందరూ అనుకుంటారు. కానీ, వాటిలో కంటెంట్ ఉంటేనే ప్రేక్షకులు ఆదరిస్తారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వాళ్ల నాన్న ఎంత పెద్ద నిర్మాతో అందరికీ తెలిసిందే. అయినా సాయి మాత్రం ఏసినీ నేపథ్యం లేనట్లు– కష్టపడుతుంటాడు. అనిల్ రావిపూడి–చిరంజీవికాంబినేషన్‌లో రానున్న సినిమాలోకొన్ని సన్నివేశాలు చూశాను.చాలా బాగున్నాయి. కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుంది. ఈ సినిమాతో విజయాన్ని సొంతం చేసుకున్న నిర్మాత సాహు గారపాటి.. సంక్రాంతికి చిరంజీవి చిత్రంతో మరోసారి మంచి ఫలితాలు చూస్తారని బాబీ నమ్మకంగా చెప్పారు.తెలుగు సినిమాలకు థియేటర్‌లలో జనాలు రావడం లేదని ఈ మధ్య కామెంట్స్ వినిపించాయి.

## కల్కి–2 నుంచి తప్పుకున్న దీపిక



ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కల్కి 2898 ఏడీ' పార్ట్–2 నుంచి దీపక తప్పుకున్నారు. గతేడాది విడుదలైన ఈ చిత్రం భారతీయ సినిమాకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చి ఎన్నో అవార్డులను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్ ఉన్నట్లు– ఇప్పటికే చిత్రబృందం వెల్లడించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ మూవీ టీమ్ సడెన్ షాక్ ఇచ్చింది. దీని సీక్వెల్‌లో దీపికాపదుకొణె నటించడం లేదని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టింది. 'కల్కి' సీక్వెల్‌లో దీపిక భాగం కాదని అధికారికంగా తెలియజేస్తున్నాం. తొలి భాగం కోసం ఆమెతోసుదీర్ఘ ప్రయాణం చేసినప్పటికీ రెండో పార్ట్‌లో భాగస్వామి కాలేకపోయింది. గొప్ప టీమ్‌తో కల్కి సీక్వెల్ మీముందుకు వస్తుంది. భవిష్యత్తులో దీపిక మంచి సినిమాలతో అలరించాలని కోరుకుంటున్నాం అని వైజయంతీ మూవీస్ పోస్ట్ పెట్టింది.

## కొత్త ప్రయాణం మొదలు పెట్టిన సన్నీ లియోన్



వెండితెరపై తన గ్లామర్‌తో, ప్రత్యేక గీతాలతో ప్రేక్షకులను అలరించిన ప్రముఖ నటి సన్నీ లియోన్ తన కెరీర్‌లో ఓ కొత్త అడుగు వేశారు. కేవలం నటిగానే కాకుండా ఇప్పుడు నిర్మాతగా కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు విక్రమాదిత్య మోత్వానే దర్శకత్వంలో రానున్న ఓవెబ్ సిరీస్‌కు ఆమె నిర్మాతగా వ్యవహరించనున్నారు. ఈవిషయాన్ని సన్నీ స్వయంతన సోషల్‌మీ డియా ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్ గురించి సన్నీ లియోన్ మాట్లాడుతూ, "ఇది నిజ జీవిత సంఘటనల ఆధారంగా రూపొందుతున్న సిరీస్.స్క్రిప్ట్ వినగానే ఎంతో స్ఫూర్తి పొంది, వెంటనే ఈప్రాజెక్ట్‌లో భాగంకావాలని నిర్ణయించుకున్నాను. ఇలాంటి ఒక మంచి కథతో నిర్మాతగా నా ప్రయాణం ప్రారంభించడం చాలా సం తోషంగా ఉంది" అనితన పోస్ట్‌లో పేర్కొన్నారు. తన కెరీర్‌లో ఇది ఒక ప్రత్యేకమైన మైలురాయిగా నిలుస్తుందని ఆమె అభిప్రాయపడ్డా రు. ఈ వెబ్ సిరీస్‌ను కేవలం దేశీయంగానే కాకుండా, అంతర్జాతీయ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నత ప్రమాణాలతో నిర్మించనున్నట్లు తెలుస్తోంది.

కథలోని భావోద్వేగాలను సహజంగా పండించేందుకు చిత్ర బృందం ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం ప్రీ–ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. గ్లామర్ పాత్రలకు కేరాఫ్‌గా నిలిచిన సన్నీ లియోన్, ఇలాంటి ఒక స్ఫూర్తిదాయక కథతో నిర్మాతగా మారడంపై బాలీవుడ్‌లో ఆసక్తికర చర్చ జరుగుతోంది.

## మెమోరబుల్‌గా రాంచరణ్, జాన్వీకపూర్ సాంగ్





తెలుగు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి పెద్ది. రాంచరణ్‌లీడ్ రోల్‌లో నటిస్తున్నాడుయాక్షన్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న ఈచిత్రానికి ఉప్పెన ఫేం బుచ్చి బాబు సాన దర్శకత్వం వహిస్తున్నాడు.బుచ్చిబాబు సినిమాఅంటే హీరోయిన్ పాత్రలు బలమైన భావోద్వేగాలు, ఎఫెక్టివ్‌గా ఉంటాయని తెలిసిందే.ఈ చిత్రంలో జాన్వీకపూర్ రాంచరణ్ ప్రియురాలిగా కనిపించనుంది. ఇప్పటివరకు ఒకే ఒక పాటషూట్ చేయగా.. త్వరలోనే రాంచరణ్,జాన్వీకపూర్‌పై వచ్చే మాంటేజ్ సాంగ్‌ను చిత్రీకరించనున్నారట మేకర్స్. ఈపాట సినిమా కథను ముందుకు తీసుకెళ్లేలా సాగుతూ సరికొత్తగాఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్. మొత్తానికి రాంచరణ్, జాన్వీకపూర్ అంద మైన రిలేషన్‌షిప్‌ను బుచ్చిబాబు సిల్వర్ స్క్రీన్‌పై ఎలా చూపిస్తాడన్నది ఆసక్తికరంగా మారింది. పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌అందిస్తున్నాడు. పెద్ది మార్చి 27న 2026న థియేట ర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈచిత్రంలో జగపతిబాబు, దివ్యేందు శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి.

## నాకు మందు తాగే అలవాటు ఉంది



తెలుగులో వరుస విజయాలతో 'గోల్డెన్ బ్యూటీ'గా పేరు తెచ్చుకున్న నటి సంయుక్త మీనన్, ఇటీవల తాను చేసిన కొన్ని వ్యాఖ్యల తో వార్తల్లో నిలిచారు. తనకు మద్యం సేవించే అలవాటు ఉందని ఆమె బహిరంగంగా చెప్ప డం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అ యితే, తాను రోజూ మద్యం తీసుకోనని, కేవ లం తీవ్రమైన ఒత్తిడి లేదా ఆందోళనగా అనిపించిన సందర్భాల్లో మాత్రమే కొద్దిగా తీసుకుంటానని ఆమె స్పష్టం చేశారు. మానసిక ప్రశాంతత కోసం అప్పుడప్పుడు ఇలా చేస్తానని సంయుక్త వివరించారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు.పవన్ కల్యాణ్ 'భీమ్లా నాయక్' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన సంయుక్త, ఆ తర్వాత 'సార్', 'విరూపాక్ష'తో పాటు పలు చిత్రాలతో విజయాలు అందుకున్నారు. బాలకృష్ణతో కలిసి నటించిన 'అఖండ 2' సినిమా ప్రీప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. 'స్వయంభు', 'నారి నారి నడుమ మురారి', పూరి జగ న్నాథ్, విజ య్ సేతుపతి చిత్రాల్లో ఆమె నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమాలు షూటింగ్ జరుపుకుంటున్నాయి.

## కన్నడ భామ ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్టు



బీర్బల్ మూవీతో కెరీర్ ను స్టార్ట్ చేసిన రుక్మిణి వసంత్, సప్త సాగరాలు దాటి సైడ్ ఎ, సైడ్ బి సినిమాలతో విపరీతమైన క్రేజ్ ను సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం కన్నడ, తమిళ, తెలుగు భాషల్లో నటిస్తూ భారీ డిమాండ్ ఉన్న టాలెంటెడ్ హీరోయిన్లలో ఒకరిగా రుక్మిణి ఎదిగారు. విజయ్ సేతుపతి సరసన ఏస్ సినిమాలో నటించి కోలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన రుక్మిణి రీసెంట్ గానే కాంతార చాప్టర్1 షూటింగ్ లో జాయిన్ అయ్యారు.

కాంతార1 తో పాటూ శివ కార్తికేయన్ తో కలిసి రుక్మిణి ఓ సినిమా చేస్తున్నారు. అది కాకుండా మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా రుక్మిణి హీరోయిన్ గా నటించనున్నారు. అయితే ఇప్పుడు మరో భారీ ప్రాజెక్టులో రుక్మిణి చోటు దక్కించుకుందనే విషయం ఆమెను మరోసారి వార్తల్లో నిలిపింది. పలు భాషలకు చెందిన స్టార్లు అదే యష్ హీరోగా వస్తోన్న టాక్సిక్. కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాల తర్వాత యష్ చేస్తున్న సినిమానే టాక్సిక్.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215